PROPHETIC
REVELATION

# దేవుని స్వరూపము మరియు పోలిక



# THE IMAGE AND LIKENESS OF GOD

మానవునిలోని
ఆత్మ, శరీరము
మరియు ప్రాణమును
గురించిన సిద్ధాంతము

వినుటకు చెవిగలవాడు వినునుగాక!

# PROPHETIC*REVELATION

**Ghim Moh Estate Post Office • Box 333**
**Republic of Singapore 912742**

**Internet Website address: www.propheticrevelation.net**
[Mirror site: www.propheticrevelation.com
Email address: richardgan@propheticrevelation.net

**First Print in Telugu - 2010** **Copies : 1000**





This brochure is made available to you through the Love and contributions of the Believers of the *Endtime Message* around the world. It is published and distributed by **PROPHETIC*REVELATION** with the prayer that the Word presented in the message will become a Living Revelation to you and that you may stand and bear the Name of the Lord Jesus Christ faithfully before all men.

Additional copies of this or any previous issue will be supplied FREE upon request, while stocks last, to individuals desiring to know the *'Message of the Hour'*.

~~~~~~~~~~~~~~~~~~~~~~~~

Any offering intended for this Ministry must be made payable in Singapore dollars to Richard Gan only. Nothing else must be written on the cheque, bank draft, postal order or money order. **PROPHETIC*REVELATION** is not a society or a religious organisation and, therefore, does not have a banking account. All offerings are gratefully acknowledged and, unless otherwise specified, are used to defray the printing costs of this brochure.

Additional copy of this particular brochure may be available.
**Pastor B. Sadanandam,** Ambedkar Nagar, Pedakakani Post,
Guntur Dist. (A.P.) - 522 509. Cell : 9247520978


**This brochure cannot be sold or used in any way for the soliciting of funds.**



Published by Richard L. S. Gan
Printed by : పాస్టర్ బి. సదానందం, అంబేద్కర్‌నగర్, పెద్దకాకాని పోస్ట్, గుంటూరు జిల్లా, **522 509**
Designed and Printed at: Esther Graphics, SriNagar, Guntur - 2, Cell: 9949809606
~~~~~~~~~~~~~~~~~~~~~~~~

# దేవుని స్వరూపము మరియు పోలిక



- రిచర్డ్ ఎల్.ఎస్. గాన్

---------------

*"దేవుడు – మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము (అని)... దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను." (ఆది 1:26,27)*

పై రెండు వచనాలను ఆధారం చేసుకొని మరియు క్రింద తెలుపబడిన వచనాలకు పై వచనాలకు గల సంబంధమును అర్ధమును చూడలేని ఆచారపూరిత సంఘముల చేత నడిపించబడుతున్న నామకార్ధ క్రైస్తవులు, మొదటి మానవులైన ఆదాము హవ్వలు సృజింపబడుటలో పరిశుద్ధ త్రిత్వము (లేక) ఇమిడియున్న ముగ్గురు దేవుళ్ళు పాలుపొందారని నమ్ముచున్నారు.

*"దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజింప బడినపుడు వాటి వాటి ఉత్పత్తి క్రమము ఇదే...దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. (ఆది 2:4–7)*

పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందకుండా బైబిలునందలి దైవ వాక్యపు ప్రత్యక్షత లోతైన అర్థమును గ్రహించుట కష్టము అయితే తిరిగి జన్మించిన అనుభవముగల దేవుని బిడ్డలకు వాక్యసత్యమును గ్రహించునట్లు సత్యవిషయము వైపు మనలను నడిపించి, బోధించుటకు పరిశుద్ధాత్మ ద్వారా విశేషాధికారాన్ని దేవుడు మనకు ఇచ్చాడు. (యోహాను 14:17,26)

పరిశుద్ధ లేఖనాలలోని నిధులను కనుగొనునట్లు ఆత్మీయ కనుదృష్టి కొరకు నిండిపొర్లుచున్న సమృద్ధియైన ఆత్మను వాక్య సత్యమును గ్రహించుటకు కావలసిన ఆత్మీయ తైలమును తన బిడ్డల కిచ్చుట ఎంతో అద్భుతమైన ఆశీర్వాదమైయున్నది. ఆమేన్! కనుక మన కనులను నేత్రాంజనము (Eye-Salve) వంటి పరిశుద్ధాత్మకు లోబరిచి పరిశుద్ధగ్రంథములో వ్రాయబడిన మన స్వరూపము, మన పోలిక అనుమాటలకు అర్ధసత్యములను చూద్దాము.

## వాక్యపరిశీలన

స్వరూపము, పోలిక అనే రెండు పదాలు ఒకే విధంగా అనిపించినప్పటికీ అర్థాలు భిన్నమైనవి. అనావశ్యకమైన వాటిని వ్యర్థంగా మరల మరల వ్రాసే మనుష్యులవలే దేవుడెన్నడూ వ్రాయించడు.

స్వరూపము (Image) : అనగా హెబ్రీ బాషలో (tselem) అనగా నీడ, ఒక నిజవస్తువుయొక్క రూపమును తెలియజేయునది (***representation of substance***)

పోలిక (***likeness***) : హెబ్రీ బాషలో "(***demooth***)".అనగా రూపము

ఆదికాండము 1వ అధ్యాయము 26,27 వచనాలను పరిశీలనాత్మకముగా మరలా చదివి దేవుడేలాగు మనుష్యుని నిర్మించాడో తెలుసుకుందాము. 26వ వచనం, మొదట మన స్వరూపమందు, తరువాత 27లో మన పోలిక చొప్పున నరులను చేయుదము (అని) దేవుడు తన స్వరూపమునందు వాని సృజించెను. అనగా దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను.

దేవుడు మొదటగా నరుని తన స్వరూపమందు చేశాడనే విషయంలో ఎలాంటి వివాదము లేదు. తరువాత నరుని తన పోలికలో చేశాడు. అయితే నరుని యొక్క సృష్టి రెండు దశలలో చేయబడినది అని గ్రహిస్తాము.

**దేవుని యొక్క స్వరూపము ఏమిటి? దేవుని పోలిక ఏమిటి?**

బైబిలు నందలి అనేక వచనాలను పరిశీలించినపుడు దేవదూతలను, నరులను మిగిలిన సృష్టి కంటే భిన్నంగా ప్రత్యేక లక్షణాలతో చేయబడినట్లు చూస్తాము. నరుడు మొదట ఆత్మగా రూపించబడి ఆత్మ సంబంధముగా వున్నాడు. ఆత్మరూపముగా వున్న నరుడు స్త్రీగాను, పురుషునిగాను చేయబడియుండెను. దేవుని యొక్క స్వరూపము అనగా దేవుని ఆత్మయొక్క భాగముగా ఉన్నాడు.

పునరుత్పత్తి విషయమై దేవుని ఆజ్ఞ ప్రకారం మీరు ఫలించి విస్తరించి భూమిని లోబరుచుకొనుమని ఈ యొక్క ఆజ్ఞ పురుషునిగాను స్త్రీగాను కలిసియున్న ఆత్మరూపిగావున్నపుడే ఇవ్వబడినది. అనగా అప్పటికి మట్టితో చేసిన శరీరము ఏర్పరచి భూమిపై ఉండబడలేదు. దేవుని యొక్క కుటుంబమును గురించి అనగా ఆత్మీయ కుటుంబమును గురించి వివాదాస్పదైన రీతిగా క్రైస్తవుల విశ్వాసం ఉన్నది. అయితే దేవుని వాక్యము అంటే జీవవాక్యము చేత వృద్ధి చెంది విస్తరించబడినదిగా ఉండాలి. గాని కామవాంఛ వలన కలిగిన సంతానముతో కూడినది కాదు. (దేవుడు మనుమలను (Grandson's) మునిమనుమలను కలిగిలేడు.) కానీ దైవచిత్తమైన మార్గములో జీవ వాక్యము చేత పుట్టిన కుమార్తెలు, కుమారులను మాత్రమే కలిగియున్నాడు.

దేవుడు ఆత్మస్వరూపుడైయున్నాడు. లింగ బేధములేని రీతిగా ఉన్నాడు. దేవదూతలు కూడా ఇలాగే ఉంటారు. దూతలు కూడ బైబిలు నందు కనబడిన ప్రతి సమయములోను పురుషరూపములనే కలిగియుండి కనబడుట చూస్తాము. రూపించబడియున్న ప్రతి ప్రాణియందు జీవకారకముగా, జీవముగాను దేవుడే ఉన్నాడు. సర్వసృష్టికి దేవుడే తండ్రి కానీ అన్నింటికన్నా మానవునితో ప్రత్యేకరీతిగా బంధాన్ని కలిగియున్నాడు. మరోప్రక్క (దేవుని లోగల స్త్రీ సంబంధ ప్రవృత్తిని) తాను సృష్టికావించిన వాటియందు కనబరిచెను. ఉదా: మొక్కలలోని పుష్పాలు.

ఆత్మీయ మండలము (లోకము)నందు తన స్వరూపములో మొదటి జీవించు ఆత్మగా ఆదాము చేయబడెను. ఒక నరునిగాను దేవుని కుమారునిగా కూడా ఆదాము ఉన్నాడు. అయితే ఒక నిర్ధిష్టరూపము లేక ఆత్మగా ఉండెను. అప్పటికి ఆదాము ఇంకా దేవుని పోలికలోనికి మార్చబడలేదు. అయితే ఎప్పుడు ఆయన పోలికగా నరుడు చేయబడ్డాడు. ఆదికాండము 2:1-3 వచనాలు 1వ అధ్యాయమునకు కొనసాగింపుగా ఉన్నాయి. ఈ మూడు వచనాలు కూడా దేవుడు తన సృష్టి కార్యమును సంపూర్తి చేసి ఏడవ రోదున విశ్రాంతి తీసుకున్నాడని వాస్తవానికి 2:4,5 నుండి ఆదికాండము 2వ ఆధ్యాయం ప్రారంభం కావలసియున్నది. ఇందులో భూమి ఆకాశములకు సంబంధించి, భూమిపైన గల అప్పటి స్థితిని తెలుపుచున్నది. వరుడు ఇంకా అప్పటికి నేలమంటి నుండి రూపించబడలేదు. కానీ ఆత్మ స్వరూపములో మరొకచోట (ఆత్మగా, ఆత్మల లోకములో)

ఉనికిలో ఉన్నాడు. సృష్టి ప్రారంభమైన ఎన్ని రోజులకు నరుడు భూమిపైన శరీరధారిగా ఉంచబడినది ఎవరికీ తెలియదు. ఆది. 2:7 "దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.

## అధృశ్యత నుండి ఉనికిలోనికి

యోహాను సువార్త ద్వారా దేవుడు చేసిన సృష్టి యొక్క ప్రత్యక్షతను మరియు ఆయన స్వరూపము. ఆయన పోలిక అనువాటిగురించి ఒక మంచి అవగాహన కలుగుతుంది.

యోహాను సువార్త 1:1లో చెప్పబడిన వాక్యము (logos) శరీరధారిగా మన మధ్య రూపుదాల్చెను. ఇది దేవుని యొక్క మూర్తిమత్వము (theophony) పాత నిబంధన కాలములో ఈ వాక్యము యొక్క ప్రత్యక్షత మన పితరులకు ప్రవక్తల ద్వారాను (లేక) తాత్కాలిక శరీరరూప ధారణగాను వుండెను. ఈ తాత్కాలిక శరీర రూపమనేది దేవుని యొక్క కనబడబోవునట్టి శరీరముగా ఉండెను. సృష్టి జరుగుటకు ముందు అధృశ్యముగా ఉన్నట్టి జీవముగా ఉండెను. సృష్టి జరుగుటకు ముందు అధృశ్యముగా ఉన్నట్టి జీవపుబుగ్గనుండి వాక్యము (logos) మొదటగా వెలువడెను. దేవుడు తనను తాను వాక్యముగా ప్రత్యక్ష పరచుకొనెను. మరియు తరువాత ఆ వాక్యము ఏ రూపుదాల్చవలసి యుండెనో ఆ శరీర ఆకారముగానే మనలను చేసెను. ఈ గొప్ప శాశ్వతమైన ఆత్మ ఆధృశ్యముగా వుండెను. ఆదాముకూడా ఆ విధముగా ఆత్మరూపముగా మట్టిశరీరము దాల్చబోవుముందు అధృశ్యముగా తన తండ్రి (దేవుని) వలె ఉండి తదుపరి దేవుడు ఎలాగు శరీరముగా ప్రత్యక్ష పరచబడునో ఆ విధానములో భాగంగానే తదుపరిగా ఆదాము దృశ్యరూపము పొందవలసియుండెను. ఆలాగు కంటికి కనబడు రూపము యొక్క ప్రత్యక్షతయే వాక్యమైన శరీరముగా వుండెను.

ఆదాము చేయబడినపుడు దేవుడేమైయుండెనో ఆయన యొక్క ప్రతినిధిగా వుండి దేవుని ఆత్మ యొక్క రూపంగా ఉండెను. తరువాత దేవుని యొక్క రూపములో అనగా భూమిపైన నేలమట్టితో చేయబడిన నరుడు దేవుని యొక్క పోలికలను బహిరంగ పరచువానిగా ఉండెను. అప్పుడు నరుని నాసికారంధ్రాలలోనికి జీవవాయువును ఊదగా నరుడు జీవించు ప్రాణిగా ఆయెను. (ఆది 2:7) ఆ విధముగా నరుడు దేవుని యొక్క స్వరూపములోను, దేవుని యొక్క పోలికలతోను చేయబడెను. (ఆది1:26) నందు దేవదూతలతో దేవుడు తెలిపిన విధముగా నరుని సృష్టి పూర్తిచేయబడెను.

ఆదాము నిర్ణయించబడిన తాత్కాలిక శరీరమును దాటియున్నాడని 7వ సంఘదూత, ప్రవక్త–వర్తమానికుడైన విలియమ్ మారియన్ బ్రాన్హాం చెప్పెను. అది పరలోక సంబంధ శరీరముగా ఉండెను. (theophony) అ.పౌలు. 1కొరింథీ 15:40–49 మరియు 2కొరింథీ 5:1–9లో కూడా చెప్పెను. ప్రతి ఒక్క దేవుని బిడ్డ కూడా ఈ లోకమును విడిచిన తరువాత అక్షయమగు ఆ శరీరమును ధరించవలసియున్నది. ఎత్తబడు దినమున చనిపోయిన వారు మరల తిరిగి లేచి దీనిని పొందవలసియున్నది. అప్పటికి బ్రతికియున్న వారు కూడా మహిమ శరీరమును ధరించి మధ్యాకాశములో ప్రభువును ఎదుర్కొనెదరు. (గమనిక: భూమికి పునాదులు వేయకమునుపే ప్రతి ఒక్క దేవుని కుమారుడు, దేవుని కుమార్తె తమ తమ మారు రూపములను నిత్య జీవమునందు కలిగియున్నారు.

ఈ విషయము యొక్క ఆత్మీయ ప్రత్యక్షతను గనుక మనం పొందకపోతే యోబు వలె అవివేకులమై యుందుము. (యోబు 38:4–7)

# ఆత్మ – ప్రాణము & శరీరము

ఆదికాండము నందు చేయబడిన సృష్టిని గమనించినపుడు సముద్రము నందలి, ఆకాశము నందుండు వాటినే కానీ భూమిపైన జంతువులనేకానీ భూసంబంధమైన మూలకములతో మాత్రమే చేయబడెను. మరియు భూమిపై జీవించుచున్న ప్రాణులలో ఏదికూడ భూమిపైన ఉనికి లోనికి రాకమునుపు ఆదాము వలె ఆత్మరూపములో సృష్టిచేయబడియుండలేదు. ఒక్క ఆదాము మాత్రమే భూమిపైన ఉనికిలోనికి రాకమునుపు ఆత్మల మండలమునందు దేవుని యొక్క స్వరూపములో ఆత్మరూపిగా ఉన్నాడు. జీవించు ప్రాణిగా ఉన్న ఆదామునకు మిగిలిన జంతుజాలములను మధ్యగల విశిష్టమైన భేదము ఇదే.

ఆదాము దేవుని యొక్క స్వరూపములో చేయబడుటకు కారణం ఆదాము దేవుని కుమారునిగా ఉండాలని, ఆదాము యొక్క ప్రాణము దేవునిలోని జీవమూలము కనక అది దేవుని నుండి సంక్రమించిన (జన్యువుగా, అంశగా) వున్నది ఆదాము జీవించు ప్రాణిగా ఉండి ఆత్మ స్వరూపియైన తన తండ్రియొక్క గుణములను బహిర్గత పరచవలసియున్నది. దేవుడు ఎలాగైతే తన మూర్తీమత్వమును ప్రత్యక్ష పరచుకొనవలసియున్నదో దానిలో భాగంగా ఆదాము ఒక కనిపించెడి ప్రాణిగా (భూమి నుండి తీయబడిన మట్టితో రూపొందించబడిన వాడుగా ఉండి వారసత్వముగా తండ్రినుండి కలిగిన ఆత్మ సంబంధమైన మూలము యొక్క విశేషములను కనపరచవలసివున్నది. (గమనిక: బ్రదర్ బ్రాన్హాంగారు చెప్పినట్లు ప్రాణము ఆత్మకు మాత్రమే సంబంధము కలిగినది, శరీరమునకు ప్రాణము మధ్య సంబంధములేదు. ఇది ఖచ్చితమైన సత్యము.)

జంతుజాలముల యొక్క ప్రాణము భూసంబంధమైన మూలకములు మతృకగా ఉన్నవి. జంతువులు దేవుని యొక్క అంశను (ఆత్మను) తమలో కలిగిలేవు అందువలన అవి తమ సృష్టికర్తయైన, తండ్రియైన దేవున్ని ఆరాధించవు. అందువలన అవి చనిపోయిన తరువాత దేనినుండి అవి చేయబడెనో మరలా అలాగే వెనుతిరిగి వాటిలో కలసిపోతాయి. అక్కడితో వాటి ఉనికి ముగించ బడుతుంది. మరియు జీవ వాయువు తిరిగి గొప్పదైన జీవపుబుగ్గలోనికి మరలా చేరుతుంది. (ఆది7:22)

మరి ఆదాము విషయములో కూడా ఆలాగే జరుగుతుందా? దేవుడు ఆది 3:19లో చెప్పినట్లు భూమిపైన నేలమట్టినుండి చేయబడిన ఆదాము చనిపోయిన తరువాత తిరిగి మంటికి మారుతుందా?

అవును నరులు పాపము చేయుట వలన మరణము ప్రవేశించిన తరువాత ఏర్పడిన పరిస్థితి ఇది. నిజానికి ఆదాము నిత్యజీవము కలిగినవానిగాను, దేవుని యొక్క జీవముగాను వుండెను. ఇది దేవుని యొక్క లక్షణము, ఆదాము కనబడని దేవుని నిత్యజీవపు లక్షణమును మట్టితో చేయబడిన శరీరమునందు కనపరచవలసియుండెను.

ఆదాము మూడు విధములైన వాటి కలయికతో చేయబడ్డాడు అవి ఆత్మ, ప్రాణము మరియు శరీరము. ఆదాములోనే దేవుని ఆత్మ అన్నింటికి మూలం, అతని ప్రాణము అతని యొక్క స్వభావమై యుండి తానేమైయున్నాడో (తండ్రి)గా దేవుని యొక్క బీజము నుండి కలగినదైయున్నది. అతని శరీరము, ఆత్మ, ప్రాణములు నివాసము చేయుటకు ఇల్లుగా ఆత్మ ప్రాణములను కప్పియుండే ఒక గుడారముగా నున్నది అయితే పాపము ప్రారంభమైన ఫలితముగా మరణం సంభవించినది. మరణము అనగా దేవుని యొక్క నిత్యజీవము నుండి వేరగుట దీనిఫలితంగానే శరీరము క్షయము పొంది మంటిలో కలిసిపోతుంది.

"మన్నయినది వెనకటికి మన్నై పోవును" అయితే యీ మాట ప్రాణమును గురించి చెప్పబడుటలేదు. కాని ఇది శరీరమునకు మాత్రమే అన్వయించబడును. అయితే క్రైస్తవులనేకులు ప్రాణము శరీరముదే అని (ఎప్పుడైతే శ్వాస ఆగుతుందో అతని మనుగడ ఆగిపోతుంది. ప్రాణము తెలివిని కోల్పోతుందో అప్పుడది తిరిగి మట్టికి చేరుతుందని బావిస్తారు.) ఇలాంటి వారు దేవుని యొక్క స్వరూపములో చేయబడిన నరునికి, జంతువులకు మధ్య తేడా గ్రహించలేక పోతున్నారు. ఎందుకంటే నరులు, జంతుజాలములు కూడా ఒకే విధమైన జీవవాయువును తమ నాసికారంధ్రములలో కలిగియుండుటయే. ఆది 2:7, 7:22 చదవండి. అయితే నరుని యొక్క ప్రాణము నరుని శరీరమునకు చెందినదికాదు. (1థెస్స 5:37)

ఆత్మీయ జ్ఞానముతో మాత్రవే ప్రాణమునకు శరీరమునకు గల బేధమును గ్రహించగలుగుతారు. ప్రాణము అనునది స్పర్శించలేనిదిగా వుండి, సహజమైనది వారసత్వముగా పొందుకున్న కంటితో చూడలేనట్టి భాగముగా ప్రాణము వుంటుంది.

జంతువులలోని ప్రాణము, నరులలోని ప్రాణము భిన్నంగా ఉంటుంది. ప్రకృతి యొక్క నియమమును బట్టి ప్రాణమున్న ప్రతిదీ కూడా తమను పోలిన జీవులను ఉత్పత్తి చేయవలసివున్నది. దేవుడు ప్రతి ప్రాణికి ఈ విధమైన సహజ లక్షణాన్ని కలుగజేసియున్నాడు. (ఉదా: సింహం, సింహం లక్షణాలను., గుర్రం, గుర్రం లక్షణాలను., ఇలా ప్రతి ఒక్కొదానికి వేరువేరు తమదైన ప్రత్యేక లక్షణాలను దేవుడు కలుగచేశాడు) ఇలాగే ప్రతిదీకూడ. అయితే నరుడు, అంటే ఆదాము మట్టితో చేయబడిన శరీరముతో భూమిపైన ఉంచబడుటకు ముందు దేవునియొక్క ఆత్మపు గుణ లక్షణములను ఇవ్వబడియున్నాడు. దీనిని అతడు కనబరచవలసియున్నది.)

ఒక వేళ కొందరనుకుంటున్నట్లుగానే ప్రాణము శరీరమునకు చెందినదే అయితే, జంతువులు, పక్షులు పాపము చేయుటలేదుకదా మరి అవి ఎందుకు మరణించుట జరుగుచున్నది? (యెహెజ్కేలు 18:4 ప్రకారముగా "పాపము చేయువాడెవడో వాడే మృతి చెందును.)

కీర్తన 16:10 దావీదు ఆత్మతో నింపబడి పలికిన మాటను చూస్తే ఈ భేదం మనకు కనబడుతుంది. ఈ వచనంలోని పదాలతో మొదటి భాగం చూస్తే నా ప్రాణమును పాతాళములో విడువవు (***sheol***) అంటే యేసుక్రీస్తు యొక్క ఆత్మను దేవుడు పాతాళంలో విడువడు అని (మరణించిన వారికొరకు ఏర్పరచివుంచిన గృహము) రెండవ భాగం చూస్తే నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యవు అని దీనిని చూస్తే ఆయన శరీరము సమాధి చేయబడినను చెడిపోలేదని (దీనిని హెబ్రీ భాషలో (***qibrah***) ని పిలుస్తారు. (ఇలా ఎందుకు జరుగుతుంది ఆయన పాపములేని వాడు కాబట్టి)

యేసుక్రీస్తు వారి శరీరం సమాధి చేయబడినపుడు, ఆయన ఆత్మ క్రిందికి వెళ్ళి పాతాళంలోని వారి ఆత్మతో బోధించుట జరిగెను. బంధించబడియున్నవారికి (1పేతురు 3:18-19) బోధించెను వారి బంధకాలను తొలగించి పాత నిబంధన లోని పరిశుద్ధులను సాతాను చెరనుండి విడిపించెను. ఆయన పరమునకు ఆరోహణ చేసినపుడు తన సొత్తుగా చేసికొనుట జరిగెను. (ఎఫెసి 4:8-10) వారు పరలోకమునకు వెళ్ళుట జరిగెను. దీనినే ఏడవ సంఘకాలపు దూత ఆరోహణము అనిపిలచెను. అవిశ్వాసులైన వారు పాతాళపు అగాధములోనే విడువబడిరి. దీనిని 5వ కోణం అని పిలిచారు. ఆదాము చనిపోయినపుడు ఆయన శరీరం మట్టికి తిరిగిరాగా ఆయన ప్రాణము ఆత్మ మరొక కోణములోనికి వెళ్ళెను. అదేమిటంటే ఆదాము భూమిపై ప్రవేశింపక మునుపువున్న మరొక కోణముగా వున్నది. అయితే జంతువులు భూసంబంధమైనవి కావటం వలన అవి మరల భూమినే చేరును.

ఆత్మ మరియు ప్రాణములను గురించిన రెండు వాక్యములను లోతుగా పరిశీలన చేస్తే ఇవి రెండు ఒక దానికొకటి ముడిపడి యున్నట్టుగా కనబడును. నిజమైన దేవుని పిల్లల ఆత్మనుండి ప్రాణమును ఎవరు వేరు చేయలేరు. ఎందుకంటే వారిలో ప్రాణము జీవముగల ఆత్మద్వారా నడిపించబడుతుంది.

ఏ బేధములేదు అందరు పాపముచేసి... (రోమా 3:23) మరియు పాపమునకు జీతం మరణం (రోమా 6:23) పాపము చేసిన వారే మరణిస్తారు (యెహెజ్కేలు 18:4) ఇదే ఆత్మీయ మరణము ఇలాంటి వారి ప్రాణము యేసుక్రీస్తు యొక్క ఆత్మకు ఆధీనం కాకపోతే ఇక ఎప్పటికీ మరణమే వారిక నిత్యజీవము కలగియుండరు.

ప్రాణము అనునది ఊహ, మనస్సాక్షి, జ్ఞాపకము, వివేచనము ఇవ్వన్నియు ఆత్మయొక్క స్వాభావిక లక్షణాలు (1సమూ 1:15, కీర్త 77:3, 1కొరింథీ 2:11, యోబు 32:8, మత్త 26:41, యోహాను 11:33, హెబ్రీ 12:23) శరీర సంబంధమైన మెదడు తెలివి తేటలను జ్ఞానమును కలిగియుండదు. మనస్సాక్షి భావావేశము లాంటివి కలిగియుండదు. ఒక్క ఆత్మ మాత్రమే వీటిని మెదడుకు కలుగజేస్తుంది. దేవుడు శరీరసంబంధపు మెదడును స్వయంగా కలిగిలేనప్పటికీ ఒక ఆత్మగా వుండి వీటన్నిటిని మనకు కలుగజేశాడనే విషయంలో ఎలాంటి సందేహంలేదు.

మానవుని యొక్క మెదడు భూమిపైన గల నేల మట్టిముద్దవంటిది. ఇది ఒక కంప్యూటర్ నందు రకరకాల పనులు చేయునట్లు కూర్పు చేయబడిన ఒక సర్క్యూట్ వలె ఉండి (సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంలైన రీసనింగ్, ఇంటిలిజెన్స్, మెమోరి వంటి వాటిని కలిగియున్న చిప్ మరియు మాగ్నటిక్ డిస్క్) మనిషిలో ఆత్మ వున్నపుడు మాత్రమే పనిచేయును. అదేవిధముగా కంప్యూటర్ నందు అంతరాయము (లేక) మెదడు వంటి సర్క్యూట్ దెబ్బతిన్నపుడు కంప్యూటర్‌నందు కొన్ని బాగాలు పనిచేయుట ఆగిపోవునో మెదడులో జరిగిన చెఱుపు వలన శరీరంలోని కొన్ని భాగాలు పనిచేయక స్తంబించిపోతాయి. ఇవి మరల బాగుచేయు వరకు ఇలాగేవుంటాయి. అయితే ఆత్మ వలన బుద్ధి కుశలత, మనస్సాక్షి, ప్రేమానురాగాలు కలిగి ఇవన్నీ శరీరంలోనే ఉంటాయి. ఒక వేళ కంప్యూటర్ (మెదడు) కనుక చెడిపోయినట్లయితే (చనిపోతే) కంప్యూటర్ మెకానిజమ్ పనిచేయక ఆగిపోవును. (మానవ శరీరం పనిచేయక నిలిచిపోతాయి లేదా చనిపోవును. అయితే సాఫ్ట్‌వేర్ (మానవుని ఆత్మ) బుద్ధి జ్ఞానములు... మొదలైనవి. ఇంకను ఉనికిలోనే ఉంటాయి. మరలా తీర్పుదినమున మరల మట్టికి మారిన దూళిలోని శరీరమును మరల ఆత్మ-ప్రాణములు నివసించునట్లు పిలచువరకు తీర్పు ముగిసే వరకు కూడా ఉంటాయి. (మత్తయి 10:28, ఆది 35:18, కీర్త 42:1-3, ప్రకటన 6:9, 20:4)

తిరిగి జన్మించిన అనుభవం గల విశ్వాసి దేవునియొక్క జీవమును తనలో కలిగివుంటాడు. అతను తన ఆత్మను ప్రాణము ద్వారా నియంత్రించుకుంటాడు. ఆవిధమైన ఆత్మ భౌతిక శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొనును. దేవుని యొక్క మన్నా (వాక్యము) వలన అతని ప్రాణం పోషించబడి నట్లైతే దేవుని యొక్క వాక్యపు వెలుగులో నడుచుటకు సహాయకారిగా ఉండును. మరియు ప్రభువు యొక్క ఆత్మ శరీరపు కోర్కెలను అణచివేయును. ఇలా కానట్లైతే అతని ప్రాణము నియంత్రణ కలిగియుండదు. అందువలన అతను భౌతిక శరీర సంబంధమైన కోరికలచేత ప్రభావితం చేయబడతాడు. ఎందుకంటే అతను లోక సంబంధపు ఆత్మ చేత నడిపించబడతాడు.

## స్త్రీ: ఒక ఉప ఫలము:

ఆదామును భూమిపైన ఉనికి లోనికి తెచ్చిన కొద్ది కాలం తరువాత ఆదామునకు సహాయకారిగా ఉండు నిమిత్తము స్త్రీ చేయబడినది. అనస్తీషియా క్రింద (నిద్రను కలుగజేయుట ద్వారా) మొట్ట మొదటి ఆపరేషన్ భూమిమీద జరిగినది. దేవుడు ఆదాము ప్రక్క భాగమును తెరచి స్త్రీత్వముగల ఆత్మను తీసి (స్త్రీ గుణలక్షణములను) స్త్రీ గా రూపించి ఆదామునకు భార్యగా ఇచ్చెను.

ఈ సారూప్యత క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె కల్వరిలో ఆయన ప్రక్క భాగము నుండి వచ్చిన విధానమును గమనించగలము. ఈ విధముగా హవ్వ ఆదాము యొక్క ఉపఫలముగా వున్నది. పాపం చేసిన తదుపరి మాత్రమే ఆదాము హవ్వకు, హవ్వ అని పేరు పెట్టెను. హవ్వ అనగా జీవము గల ప్రతిదానికి తల్లి అని అర్థము.

ప్రకృతిలో జీవముగల ప్రతిదానిని జతలుగా దేవుడు ఏర్పరచెను. కాని హవ్వ మినహా మిగిలిన సృష్టి అంతా కూడా ప్రథమ మూలముగా ఉండెను. (ఒరిజినల్ క్రియేషన్‌గా) హవ్వ ప్రకృతిలో నియమాను సారంగా కానీ సామీప్యతను కాని లేక హవ్వ ఒక మూల సృష్టినుండి తీయబడిన ఒక ఉపఫలముగా ఉన్నది. కనుకనే "ఆదాము మోసపరచలేదుగాని స్త్రీ మోసపరచబడెను." (1తిమోతి 2:14) అని వ్రాయబడినది.

## దేవుని స్వరూపము & పోలికలు చెఱుపబడుట

ప్రకృతి నియమాను సారంగా ప్రాణమున్న ప్రతి జీవి తమను పోలిన వాటిని ఉత్పత్తి చేయవలెను. ఆదికాండము 5:3 ప్రకారముగా ఆదాము దేవుని కుమారునిగా ఉన్నాడు. అయితే అతని కుమారుడైన షేతు తన (ఆదాము) పోలికలోను తన స్వరూపముగాను ఉండెను. అయితే షేతు ఎందువలన దేవుని పోలికగా, దేవుని స్వరూపంతో జన్మించలేదు? దీనికి గల కారణం ఏమిటి? ప్రకృతి నియమంలో మార్పు జరిగిందా?

హవ్వ ఆదాముల అవిధేయత వలన పాపము లోకములో ప్రవేశించిన తరువాత మరణము అన్నిటిపైన అధికారము సంక్రమించినది. ఈ కారణము చేత ఆదాములోని దేవుని యొక్క మూలపు స్వరూపము, పోలికల చెఱుపునకు కారణం అయినది. షేతు జన్మించినపుడు సాధారణముగానే పతనమైన తండ్రిగావున్న ఆదాము యొక్క స్వరూపము, పోలికలలో జన్మించెను. (ఆదాము మొదట కలిగియున్న దేవుని స్వరూపం పోలికలను కోల్పోయి ఒక సాధారణ ఆదాముగా ఉండుట వలన షేతు దేవుని కుమారునిగా కాక నరుడైన ఆదాము కుమారునిగా జన్మనుపొందెను.)

పాపము చేయక మునుపు ఆదాము ఒక దైవ మానవునిగా ఉన్నాడు. ఆదాము మొదట ఒక ఆత్మగా రూపించబడి, ఒక దైవముగాను తరువాత మట్టి శరీరములో ఉంచబడుట ద్వారా మానవునిగా భూమిపైన ఉండెను. అయితే పాపము ఆదాములోని దేవుని యొక్క స్వరూపమును పోలికలను చెడగొట్టి మనస్సును, శరీరమును ప్రాణమును మలినపరచెను.

నరులు చెడుతనము వలన భూమిపైన గల సమస్త సృష్టిని పాలించే అధికారం పోగొట్టుకున్నాడు. అప్పటినుండి ఈలోకమునకు దేవునిగా సాతాను అధికారము పొందుట జరిగెను.

## ప్రధాన సృష్టి ఎన్నడూ మోసపరచబడదు

మనకు తెలుసు ఆదాము దేవుని యొక్క మూలపు సృష్టి అని హవ్వ ఆదాము ప్రక్క భాగము నుండి తీయబడిన ఒక ఉప ఫలము. అపో.పౌలు చెప్పినట్లు ఆదాము మోసపరచబడ లేదుగాని స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను. (1తిమోతి 2:14) మరియు బ్రదర్ బ్రాన్హాం గారు కూడా మూలపు సృష్టి ఎన్నడూ మోసపరచబడదు అని బోధించారు. అయితే పాపము ఒక నరుని వలన ప్రవేశించినది. ఒక స్త్రీ వలన కాదు అని వ్రాయబడుట ఎలా జరిగినది?

స్త్రీ కనుక తన భర్త ప్రక్కనే ఆయనతోనే ఉండినట్లయితే, ఆమె సర్పము చేత యుక్తిగా మోసపరచబడి ఉండేదికాదు. అయితే ఆమె తన స్వంత చిత్తమును, ఆలోచనను జరిగించాలని అనుకున్నది. కాని దేవుని ఆజ్ఞను వినకపోవుట వలన సాతానుచేత మోసగింపబడినది. (అనేక పరిసీలనలలో స్త్రీలు, పురుషులకు మాత్రమే అప్పగించబడిన ప్రత్యేకించబడిన బాధ్యతలను స్త్రీలు నేడు జరిగించుచున్నారు. (వాక్యము నిషేదించినవాటిని తమంతట తాము బలత్కారముగా పురుషుని బాధ్యతలు జరిగించుచున్నారు. (ఆది 3:16, 1తిమోతి 2:11-12, 1కొరింథీ 14:34, ఎఫెసీ 4:8బి, 11, 5:22,23 చదవండి.

స్త్రీకి తలగా యుండునట్లు పురుషుని దేవుడు నియమించెను. మరియు స్త్రీ పట్ల బాధ్యతను కూడ అప్పగించెను. ఈ కారణం చేతనే దేవుడు పురుషుడే తనకు జవాబుదారీగా ఉండాలని తలంచి నియమించెను. (ఆది 3:9)

తన భార్య మంచి, చెడు తెలివినిచ్చు వృక్షఫలములను తిన్న విషయము గమనించి నపుడు తన భార్యకు దేవుని యొద్ద నుండి తీర్పు (మరణం) రాబోతుందని ఆమె నశించునని తలంచి ఆదాము సందిగ్ధంలో పడెను. ఆ సమయములో అతను ఏదైనా చేయలేకపోతే తన భార్యను తనలో ఒక భాగము కోల్పోతాడు. మరోప్రక్క దేవుని ఉగ్రత నుండి ఆమెను కాపాడుకొను నిమిత్తము ఆదాము దేవుని ఆజ్ఞను అతిక్రమించుటకు తన భార్య యొక్క పాపము విషయమై ఏకీభవించి భార్యతో కూడా నిలచెను.

ఆదాము దేవుని కుమారుడైయున్నందున దేవుని యొక్క మనస్సును గురించిన అవగాహన గలిగియుండెను. దేవుడు తనకు తండ్రిగా ఉండుటవలననూ తాను దేవునితో భాగమైయున్నందున దేవుడు తనను నశింపచేయడను సంగతి ఆదాము బాగుగా ఎరిగియుండెను.

ఈ విధమైన ప్రత్యక్షత కలిగియుండి దేవుని వాక్యము నుండి మరియు దేవుడు తన కిచ్చిన స్థితినుండి బయటకు వచ్చి తన వధువును (హవ్వను) మరణ శాసనమునుండి విమోచన (విడుదల) కలిగించి ఆమె పాపముతో పాటుగా ఏకమగుట జరిగెను. ఈ విధముగా పాపమును ఆదాము బలపరచుట వలనను పాపము మానవులందరికి సంప్రాప్తించుటకును కారణమగుట వలన పాపము ఒక నరునివలన ప్రవేశించినది. అనుట అర్థమవుతుంది. అయితే ఆదామునకు తాను చేసే పని వలన జరుగు పర్యవసానం దేవునివలన తెలిసేయున్నది. అయితే దేవునికి అవిధేయునిగా నడచునట్లుగా ఆదామును ఎవ్వరూ మోసగించలేకపోయెను. "ఆదాములో తాను ప్రేమించు వారిని రక్షించుట అను దేవుని గుణమును చూస్తాము. ఆదాము యొక్క క్రియలో కూడా చివరి ఆదామైన యేసుక్రీస్తునకు సాదృశ్యముగా ఉన్నది. ఎలాగంటే పరలోకములో దేవునియొద్ద గల తాను కలిగియుండిన మహిమను విడచి తన వధువు యొక్క పాపముతో పాలి భాగస్తుడైన క్రీస్తును. మరియు పాప శరీరము ధరించెను. శిలువలో తన శరీరమందు శిక్షను భరించెను. (రోమా 8:3)

పాపమునకు తీర్పును విధిస్తూ పాపములో పాలుపొందిన ముగ్గురిలో ఒక్కడు సాతాను తంత్రములో పాలి భాగస్తుడైన సర్పమును శరీరాంగములు కోల్పోయి సర్పంగా జీవించమని శపించెను. (ఈ తీర్పునకు ముందు సర్పము పాముగా యుండలేదు. నేలపైన ప్రాకే జాతి ప్రాణిగా లేదు అయితే కొద్దిగా జ్ఞానం కలిగి మాట్లాడే ప్రాణిగా ఉండి, భూమిపైన గల జంతువులన్నింటి కంటే యుక్తిగలదిగా మనుష్యుల పోలికలకు దగ్గరి సంబంధము కలిగియున్నదిగా సృజించబడెను. రెండవదిగా స్త్రీ యొక్క ప్రసవ వేదన అధికమగునని విధించబడిన తీర్పులో స్త్రీ యొక్క పునరుత్పత్తి అవయవములు శపించబడెను. దీనిని బట్టి స్త్రీ తన శరీరభాగములను తప్పైన రీతిగా వుపయోగించునట్లుగా మోసగించబడినదని ఋజువగుచున్నది. ఆమె ఆ సర్పముతో వ్యభిచారములో పాల్గొన్నది. మూడవదిగా పురుషుడు శపించబడలేదు. కానీ తాను తన భార్య పాపముతో పాటే భాగస్తుడగుటవలన అతని నిమిత్తము భూమి శపించబడెను. క్షయమగు శరీరమును పోషించుకొనుటకు చెమటోడ్చి నేలను సాగుచేయుదువని శపించెను. (భూమిపైన సృష్టి యావత్తు మునుపటి మహిమను మరలా పొందునట్టు యేసుక్రీస్తు యొక్క విమోచన కార్యము దీనిలో ఇమిడి యున్నది. (రోమా 8:18-23, 11:6-9)

తరువాత ఇరువురు కూడా దేవుని నుండి వేరు పరచబడి నిత్య జీవమును కోల్పోయిరి. అయితే దేవుడు వారికి విమోచన ఏర్పరచుట వలన యేసుక్రీస్తు ద్వారా మరణము మ్రింగివేయ బడినది. ప్రభువు నామమును కలిగియుండుట ఎంత ఆశీర్వాదకరము. ఆమేన్.

## భేదమైన సంతానము

మానవుల పాప ఫలతిముగా మరొక సంతానము ఉత్పత్తి జరుగుటకు కారణమైనది. ఆ సంతానమే కయీను సర్పము యొక్క సంతానము, కయీను ఆదాము హవ్వలకు కలిగిన సంతానముకాదు. కయీను సర్పము మరియు హవ్వలకు కలిగిన కుమారునిగా ఉన్నాడు. ఇట్లుండగా హేబేలు ఆదాము, హవ్వల కుమారునిగా ఉన్నాడు. దీనిని బట్టి హవ్వ జీవముగల ప్రతిదానికి తల్లి అని పిలువబడినది. ఈ విధముగా ఆదిపాపము పౌరసత్వముగా మానవులకు సంక్రమించుట ప్రారంభమైనది.

కయీను ఒక విపరీత ప్రవర్తన వలన కలిగిన సంతానముగా ఉన్నాడు. కయీను భూమిపైన ఉత్పత్తి అయిన మొట్టమొదటి హైబ్రీడ్ సంతానముగా ఉన్నాడు. భూమిపైన జీవముగల ప్రతిదీ అది మంచిదైనను, చెడ్డదైనను అది దేవుని వలన కలిగినదే (యెషయా 45:7) దేవుని ఏర్పాటు ప్రకారముగా పునరుత్పత్తి నియమము ననుసరించి ప్రతి జీవి తమను పోలిన వాటిని వుత్పత్తి చేయవలసియున్నది. నిజానికి కయీను ఒక మోసగాడైన ఒక చెఱుపుచేయు వానిగా సాతాను యొక్క మోసకరపు విత్తనాన్ని హవ్వ యొక్క మనస్సు అనే తోటలో సర్పము సహాయముతో విత్తగలుగుట ద్వారా శారీరక తోట ద్వారా భేదమైన సంతానాన్ని కలుగచేసినాడు.

కయీను దేవుని చేత ఏర్పరచబడిన ప్రకారముగా కాక విరుద్ధమైన రీతిగా కలిగినవాడుగా ఉన్నాడు.

## సంకరణము చేయబడిన సంతానము: ఒక ప్రాణము రెండు ప్రవృత్తులు

భూమిపైన జీవము గల ప్రతిప్రాణి కూడా ఒక ప్రత్యేక గుణ లక్షణాన్ని కలిగివుంటుంది. దేవుడు వాటికిచ్చిన ప్రత్యేక తలన్నింటిని కూడా తమనుండి కలుగు సంతానమునందు వెల్లడి చేయుట జరుగవలెను. ఉదా॥ ఒక గుర్రము - తనను పోలిన గుర్రమును, గుర్రపు లక్షణములను.,

ఒక గాడిద – తనను పోలిన గాడిదను గాడిద లక్షణాలను మాత్రమే బహిర్గత పరచవలసియున్నది. ఇలాగ ప్రతిదీ కూడా వుండవలెను.

ఆదాము జీవించు ప్రాణిగా భూమిపైన ఉంచబడినపుడు ఆయన తనయందు తనతోవున్న దేవుని ఆత్మయొక్క ప్రవృత్తిని (లేక) రూపలక్షణాలను బహిరంగ పరచవలసియుండెను. ఆదాము వాక్యమైన దేవుని చేత రూపించబడిన దేవుని సంతానముగా ఉన్నాడు. వేరే ఇతర ప్రవృత్తి లేదు. అతనున్న స్థితి నుండి పడిపోయిన తరువాత కూడా అతని గుణగణాలలో ఎలాంటి మార్పు కలిగిలేదు. కానీ ఆదాము పతనమైన దేవుని కుమారునిగా ఉన్నాడు. ఆదాము తరువాత కలిగిన సంతతివారిలో ఒక్క మొదట జన్మించిన వారు తప్ప మిగిలిన వారందరును పతనమైన ఆదాము పాప స్వభావము సంక్రమించినవారుగా ఉన్నారు. అందువలన వారు కయీను మార్గంలో నడిచిరి మరియు నరుల కుమార్తెలైన కయీను సంతతి వారితో పోయిరి దీని ఫలితముగా మానవత్వ విలువలు పడిపోయి దుర్నీతి చెడునడత ప్రవేశించి స్వచ్ఛమయిన ఆదాము సంతతి కయీను సంతతిలో కలిసి పోవుట జరిగినది. అందువలన ఒక్క ప్రాణము రెండురకాలైన ప్రవృత్తులతో రూపుదాల్చుట జరిగినది.

రెండవ రకమైన ప్రవృత్తి ఏమైయున్నది? అది ఎలా వచ్చింది? అంతర వివాహముల వలన ఆది మానవ ప్రాణములోనికి ఏవిధముగా ప్రవేశించినది?

ఆ రెండవ ప్రవృత్తి సర్పపు గుణ లక్షణములు ఇవి సర్పము నుండి కలిగినవి సర్పము యొక్క బీజము ద్వారా ఈ ప్రవృత్తి మానవ ప్రాణములో ప్రవేశించినది.

కయీను సర్పము యొక్క బీజమైనందున అక్రమ సంతానముగా ఉన్నాడు. అయినప్పటికీ తనలో దేవునిని ఆరాధించాలనే సహజ జ్ఞానమును కలిగియున్నాడు. అయితే ఆదాము ఒక్కడే దేవుని స్వరూపమందు చేయబడి దేవుడైన తండ్రిని ఆరాధించవలసిన కుమారునిగా ఉండెను. సర్పము ఒక జంతువు కనుక దానిలో దేవుని జీవము దానితో లేదు. ఎందుకంటే సర్పము దేవుని స్వరూపములో చేయబడలేదు. కాబట్టి సర్పము దేవునిని ఆరాధించలేదు. కానీ దాని సంతానము (కయీను) ఆరాధించగలుగుతుంది. ఇలా జరుగుటకు కారణం ఏమిటి? ప్రాణము అనునిది జీవించియుండు ప్రాణములో అంతర్భాగముగా నుండు సహజమైన భాగముగా ఉ ండేది అని అర్థము. మానవుల మరియు జంతువుల ప్రాణమునకు మధ్య భేదము కలదు. ప్రాణము అనునది ఆత్మ యొక్క స్వభావమైయున్నది. ఆదాము దేవుని యొక్క జీవాత్మనుండి దీనిని పొందియున్నాడు. అందువలన దేవుని గుణ లక్షణములను కలిగియుండెను. జంతుజాలములు తమ తమ సహజ గుణములను కలిగియుంటాయి. ఉదా॥ ఒక గుఱ్ఱము యొక్క ప్రాణము గుఱ్ఱపు ఆత్మనే లేదా గుణలక్షణాలనే కలిగియుంటుంది. అలాగే ఒక గాడిద తన నుండి గాడిద యొక్క లక్షణాలనే సంక్రమింపచేస్తుంది. ఇదే విధముగా సర్పము తనదైన లక్షణాలను కలిగియుంటుంది.

ఒక విషయాన్ని మీకు వివరించుచున్నాను. సృష్టికర్తచేత రూపించబడిన స్వచ్ఛమైన మూలపు విత్తనము తన వంటి గుణ లక్షణాలు కల వాటినే కలుగజేస్తుంది. అయితే ఒక విత్తనము ఎప్పుడైతే మరొక విత్తనముతో కలసి సంకరణము జరుగుతుందో అప్పుడు వాటి వలన కలిగే వాటిలో రెండు రకాల విత్తనపు లక్షణాలు ఉంటాయి. ఉదా॥ ఒక నిమ్మ చెట్టును, నారింజ చెట్టును సంకరణం చేస్తే దానినుండి నారింజ చెట్లను వేరుగా పొందలేము. కాని నిమ్మ, నారింజ ఫలాలనే పొందుతాము. రెండు రకాల లక్షణాలుగల ప్రాణములను గురించిన సిద్ధాంతము కూడా ఇదే విధమైనది.

విత్తనం అనగా విత్తనమే హైబ్రీడ్ విత్తనం అనగా రెండు రకాల గుణాలను తనలో కలిగినది అని అర్థము అలాగే కయీను కూడా ఈలాంటి సంతానముగా ఉన్నాడు. సర్పము తన జతయైన ఆడు సర్పముతో కూడినపుడు స్వచ్ఛమైన సర్పపు లక్షణాలు గల సంతానము ఏర్పడేది. అయితే ఇక్కడ సర్పము సాతానుకు లోబడి దాని చేతిలో ఒక చెడ్డ కార్యము చేయుటకై వాడబడుట వలన రెండు విధాలుగా చెరుపబడినది.

పురుషుడైన ఆదాము యొక్క భాగమైయున్న హవ్వ దేవుని వాక్యము యొక్క సంతానమై యున్నది. కనుక వాక్యము వెనుక నిలిచి వుండవలసిన హవ్వ నేటి అనేక మంది స్త్రీల వలె జ్ఞానమును వెదుకుటకు ఆసక్తి చూపి నేటి అనేకమంది స్త్రీలవలె తాను చక్కగా మాట్లాడుచున్నానని (బోధించగలదని) తలంచినది. క్రీస్తునందున్న సోదరీమణులారా వాక్య సత్యములో నిలవండి. ఎప్పుడైతే స్త్రీ తన మనస్సులోనికి సాతాను మాటను నేర్చుకున్నదో మోసకరమైన విత్తనం నాటబడుట జరిగినది. దీని వలన స్త్రీ ఆత్మ సంబంధమైన వ్యభిచారమునకు సిద్ధపడినది. అటు తరువాత శరీరక సంబంధమైన క్రియ జరుగుట వలన రెండు విధాలైన (ఆత్మ, శరీర) వ్యభిచారము జరిగినట్లయినది. ఈ విధమైన చెడు క్రియ ఆత్మ సంబంధమైన దేవుని స్వరూపముపైన మరియు దేవుని పోలికపైన ప్రభావం చూపినది. దీనితో ఆదాము సంతానము కలిగియుండాల్సిన మూలములు చెరుపబడినవి. ఈ విధముగా ఆదిపాపము జరిగినట్లు నిర్ధారణగా గ్రహించవచ్చు.

## సర్పసంబంధమైన స్వభావం

మనమిప్పుడు ఆదాము అతని తరువాతి సంతానమును మరియు కయీను అతని తరువాత సంతానములను గురించి క్లుప్తంగా పరిశీలించుదాం.

ఆదికాండము 5వ అధ్యాయంలో ఆదాము యొక్క వంశావళి షేతుతో ప్రారంభించి మొదటి వచనంలో ఆదాము వంశావళి గురించిన ఆదాము యొక్క స్వచ్ఛమైన సంతానమును గురించి వ్రాయబడింది. ఇక్కడ వ్రాసిన వంశావళిలో మొదటి సంతానమును మాత్రమే పేర్కొన్నారు. వీరందరు కూడా ఆదాము యొక్క శుద్ధ రక్తము ద్వారా కలిగిన వారుగా ఉన్నారు. అందరిలో కూడా నోవహు తప్ప మిగిలిన వారు తమ వారినే పెండ్లి చేసుకున్నారు. తమ స్వచ్ఛమైన సంతతినే కలుగజేశారు. నోవహు మాత్రమే స్వచ్ఛమైన సంతానములో చివరి వాడిగా వుండి ఒక కయీను సంతతి స్త్రీని గాని మిశ్రమ జాతి స్త్రీని గాని వివాహము చేసుకొనెను. ప్రథమ సంతానమునకు పుట్టిన కుమారులు అనేకులు కయీను సంతతి కుమార్తెలు అందంగా వుండుట చూసి భార్యలుగా చేసుకొనిరి. ఈ విధముగా వేర్వేరు గుణ లక్షణాలు గల సంతాన బీజముల కలయిక జరుగుట వలన ఉన్నత దేహులు జన్మించుట జరిగినది. ఇలాగున జల ప్రళయమునకు ముందు మరియు జల ప్రళయం తరువాత కూడా జరిగింది. (ఆది 6:1-4)

**నోట్:** ఆదాము వంశములో వ్రాయబడిన తరముల వారందరు స్వచ్ఛమైన ఆదాము సంతతి (షేతు సంతానము) గా వున్నారు. ఈ రోజు జన్మించిన వారెవరు నిజమైన ఆదాము సంతానము కాదు. మనమంతా కూడా నోవహు ముగ్గురు కుమారులలో నుండి ఏర్పడిన వారిగా వున్నాము. మన మందరము కూడా నోవహు జాతి వారముగా వున్నాము. కనుక మన మందరము కూడ నోవహు అతని భార్య కలిగియున్న రక్తము మనం నేడు కలిగియున్నాము. (ఆది 19:19)

ఆదాము అవ్వతో ఏకీభవించుట వలన పాపము ప్రవేశించుట చేత ఆదాము మరియు ఆదాము సంతతి యొక్క ప్రాణములు చెరుపబడిన లక్షణములు గలవిగా ఉండెను. ఈ విధముగా

ఆదాము యొక్క పాపమును బట్టి ఆదాము మరియు షేతు సంతానము వారు పాపము యొక్క లక్షణములను జన్యువులుగా తమతో కలిగియుండటం జరిగినది. అప్పటి వరకు వారితో అణుమాత్రమైన కూడా సర్పము యొక్క గుణ లక్షణాలు ఆత్మ సంబంధంగా గాని శరీర సంబంధముగా కూడా కలిగినవారు కాదు అప్పటి వరకు కలిగియున్న దేవుని యొక్క స్వరూపమును పోలికకు పాపమును బట్టి చెరుపు కలిగినది.

ఇది కయీను వలన జరుగలేదు. కాని కయీనుతో ప్రారంభమైనది. కయీను తన శరీర సంబంధ తండ్రియైన సర్పమునకు కొద్దిగా భిన్నముగా ఉన్నాడు. ఒక జంతువు దేవుని ఆరాధించుట జరుగదు కాని కయీను ఆరాధించినాడు. కయీను దేవుని ఆరాధించు ఈ గుణాన్ని కలిగియుండుటకు కారణం ఏమిటంటే ప్రకృతి యొక్క లక్షణం వుండటం చేతనే ఇది హవ్వ ఆత్మ ద్వారా కలిగింది. హవ్వలోని ఈ గుణము కయీనులోనికి వచ్చినది.

నిజానికి కయీను ఒక జంతువు మనిషిగా ఉన్నాడు. అతని శరీర ఆకృతి సగము జంతు సంబంధముగా సగము మనుష్య రీతిగా వుండెను. ఆత్మ వరముగా 3:12 సర్పము చేత చెడు క్రియ జరిగించుటకు ప్రేరేపించిన వాడును. దేవుని యొక్క పూర్తి ప్రత్యక్షత లేనివాడై సాతాను సంబంధిగా వుండెను. మనం ఈ విషయమును హేబేలు తనకు గల ఆత్మీయ ప్రత్యక్షతను బట్టి దేవుని అర్పణను అర్పించు విషయములో గమనించగలము.

## హేతువు లేని ప్రత్యక్షత

కయీను కలిగియున్న ప్రత్యక్షతలు:- ఇది సంకరణపు ప్రత్యక్షత. కయీను దేవుని యొక్క పూర్తి ప్రత్యక్షత మార్గంనుండి తప్పించబడి సాదారణ ప్రత్యక్షతను కలిగియున్నాడు. హేబేలు సత్యమును గురించిన పూర్తి ప్రత్యక్షతను కలిసియుండెను. హేబేలు రక్తము చిందించుట తప్పుని సరి అని మంచిదని ఆదాము నుండి గ్రహించెను. కనుకనే తాను బాగా క్రొవ్విన వాటిని తీసికొని వచ్చి దాని రక్తము చిందించి అర్పణగా చెల్లించెను.

మరియు కయీను భూమిని సేద్యము చేయు వాడుగా ఉండెను. కయీను అతనికి మంచిదని తోచిన ప్రథమ ఫలములను దేవునికి సమర్పించెను. కయీను అలోచన ప్రకారముగా తాను కష్టించి చెమటోడ్చి పండించిన దానిని అర్పించుట దేవునికి ప్రీతికరముగా ఉండునని భావించెను. రక్తమును గురించిన ప్రత్యక్షత లేనప్పటికీ దేవుని ఆరాధించు విషయము అతను ఆదాము అవ్వల జీవితాలనుండి నేర్చుకున్నట్లుగా గ్రహిస్తారు. (బహుశా రక్తము అనునది అంత ప్రాముఖ్యత లేనిదని... ఆకులు పండ్లు, పువ్వులు అతనికి మంచిగా అనిపించి ఉండవచ్చు) ఈ విధమైన సగము ప్రత్యక్షత సగము సత్యము అనునది దేవునికి అంగీకారము కాదు. ఒక ఖచ్చితమైన వాడు ఆత్మలోను సత్యములోను ఆరాధించువాడే కావలసియున్నది.

మనం గమనించవలసిన విషయం ఒకటి చూద్దాం కయీను అర్పణను తిరస్కరించిన సమయంలో దేవుడు కయీను పైన కృపను అనుగ్రహమును ఇంకనూ కలిగేయున్నాడు. దేవుడు మంచివాడుగా ఉండి కయీను అంగీకరించి నడవవలసిన మరొక మార్గాన్ని సూచించాడు. కయీను ఎదుట దీనిని ఉంచినపుడు కయీను ఈ ప్రకారముగా చేయవలసి ఉండెను. (ఆది. 4:7) కానీ కల్వరిలో దేవుడు మన పాప క్షమాపణకై ఏర్పరచిన అర్పణను ప్రజలు ఏవిధముగా తిరస్కరించు చున్నారో అలాగే తన ఎదుట ఉంచిన మార్గమును కయీను త్రోసిపుచ్చాడు. అంతేకాక మరలా వెళ్లి హత్య చేసినాడు. దేవుని కుమారుడైన ఆదాము కుమారునిగా ఉన్న కయీనులో

ఆరాధనపరమైన ద్వేషం కనిపిస్తుంది. ఇది అప్పటినుండి ఇప్పటివరకు కూడా మతం పేరుతో దేవుని ఆరాధించు విషయంలో సర్పసంతానమునకు దేవుని సంతానమునకు వైరము కలుగుచుండుట చూస్తున్నాము. కయీను మొండితనము కలవాడుగా ఉన్నాడు. దేవుని మాటను వినక పోవుటచేత వాక్యానుసారముగా తెలుపబడిన సత్యమునకు ఎదురాడుట చూస్తాము.

(ఆది 4:5-7) కయీనును, అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీను మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా యెహోవా కయీనుతో నీకు కోపమేల ముఖము చిన్న బుచ్చుకొనియున్నావేమి నీవు సత్క్రియ చేసిన యెడల తలఎత్తుకొనవా సత్క్రియ చేయనియెడల వాకిట పాపం పొంచియుండును. నీయెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని ఏలుదువనెను. అయితే కయీను ఒక సంకర సంతానముగా సర్పము మరియు స్త్రీ వలన కలిగిన కయీను సర్పం యొక్క కుమారుడు అవ్వ యొక్క లక్షణములను అనగా ఆదాములో వుంచిన దేవుని యొక్క ఆత్మ లక్షణమును కయీను కలిసియుండెను.

మెండల్ సూత్రము చెప్పుచున్నట్లుగా ప్రతి ఒక వ్యక్తి తనము చెప్పుచున్నట్లు ప్రతి వ్యక్తి తనము ఒక తగ్గి వుంటే లేన్-ఆధిపత్యమను ఒక లక్షణము కలిగియుండును.

ఇది సంకరణ విత్తనము దీని లక్షణాలు వెంటనే రెండు తరములలో కనిపిస్తుంది. తల్లిదండ్రులలో ఏ ప్రత్యేక లక్షణము లేనట్లయిన వారికి కలిగే పిల్లలలోను అనగా వారిలో వున్న ప్రత్యేక లక్షణం వారి సంతానంలో కనిపిస్తుంది. ఆ విధముగా కయీను యొక్క ప్రాణము లోని సగంభాగం పరలోక సంబంధ అంశము కలిగియుంది. మరో సగభాగం దృష్ట క్రియలకు సంబంధించినదిగా వుంది మనిషిలో కలిగే మంచి చెడు ఆలోచనలు ఒకే ప్రాణం వలన కలుగుట మనకు తెలుసు దుష్ట క్రియ సంబంధమైన (భాగం ఆదిపత్యగుణం కలిగియున్నది. ఎందుకంటే (1యోహాను 3:12)లో చెప్పబడినట్లు తనకు తానే దుష్ట సంబంధమైన దాని ప్రభావం జతకూడుట జరిగినది.)

## మ్యూల్ డాంకీ & హార్స్ ఇన్ వన్

మానవుని ప్రాణం చెరుపబడినది. అని గ్రహించుటకు ఒక ఉదాహరణ గమనించుదాం. ఒక సంకర జంతువైన కంచర గాడిదను పరిశీలన చేద్దాం ఈ కంచర గాడిదకు తండ్రి గాడిద దాని తల్లి గుఱ్ఱము. దీనికి కలిగే సంతానము తన తల్లివలె ఒక కష్టించు జీవిగాను, అదే సమయములో తండ్రి వలెనే గాడిద గుణమును కలిగియుండును. ఇది గాడిద వంటి చెవులను గుఱ్ఱము వంటి తలను కలిగియున్నది.

ఈ కంచర గాడిద గాడిద యొక్క సంతానముగా వుంది. కానీ దీని స్వరూపం మార్చబడినది. మరియు దాని ప్రవర్తన సంగం మాత్రమే గాడిదను పోలియుంటుంది. గాడిదగా పోలివుంటూనే దాని పోలికను పరిశీలిస్తే తండ్రి పోలికలతో కొంత భాగము కలిగివుంది.

మానవుడే ఈ విధమైన సంకరణ జంతువులు సృష్టికి కారణముగా వున్నాడు. జీబ్రా మరియు జెన్నే గాడిదను సంకరణ అనే జంతువు కూడా ఇంక సింహానికి, పులికి మధ్య సంకరణం అనే జంతువులను సృష్టిచేశారు. సంకరణం జరుపుట వలన నిజబీజము యొక్క స్వరూపమును మార్చబడుటయే కాక దాని పోలికలు కూడా నాశనం కావడం జరుగుతుంది.

## దేవుని యొక్క మూలపు (మొదటి పరిపూర్ణ వస్తువు) సృష్టియొక్క ప్రాధాన్యత తగ్గించబడుట

దేవుని మూలపు సృష్టిని భ్రష్టుపరచుట దేవునికి విరుద్ధమైనది ఇదే సాతాను యొక్క దుర్మార్గపు తలంపుగా యుండెను. ఈ విధముగా సంకరణం జరుపుట వలన భూమిపైన దేవుని మూలపు సృష్టి అయిన మానవునిలో దేవుని ప్రవృత్తి చెడగొట్టబడాలి ఇదే. సాతాను ప్రణాళిక ఈ పని జరుపుటకు సర్పమును ఒక స్తానంగాను కయీను దీని సంతానముగా ఇది మొదటి తరము వారితో విత్తబడి రెండు,మూడు తరముల తరువాత ప్రథమ ఫలములుగా గలిగెను. (యూదా 4:15) భూమిపై గల మానవులలో చెడుతనము దుష్టత్వమును, విత్తరునిలతోను ఈ కాలంలో మనం చూస్తాము. దీని వలన దేవుని కుమారులలో (షేతు సంతతి) నమ్మి కుమారులను కయీను సంతతి అని చెప్పుట చూస్తాము. (ఆది 6:2)

ఈ విధంగా మిశ్రమ సంతాన శరీర కలయిక వలన ఉన్నత దేహాలు కలిగారు. వారీ ఊహాలు, హృదయంలో దుష్ట బుద్ధి గలవారు. మాత్రమేకాక (ఆది 6:2) వారు దేవుని పరిశుద్ధ నామమును కూడా వారు అపవిత్ర పరచిరి (ఆది 4:26) అపవాది తన అపవిత్ర కార్యము ప్రారంభించెను. కాని ఒక నిజాన్ని మాత్రం గ్రహించలేకపోయింది. అదేవిధముగా ఆదియందే దేవుడు తన మూలపు సృష్టి ఉనికి లోనికి రాకముందు ఒక పరిహారమునుగా ఏర్పాటు చేయించుట జరిగెను. ఎందుకనగా తన మూలపు సృష్టి పతనము గురించి ఎరిగియుండెను. పతనమైన పడిపోయిన దానిని రక్షించుటకై తన అద్వితీయ కుమారుడని అర్పించుటకు నిర్ణయించెను. తన అద్వితీయకుమారుడు తన మొదటి చేతపనిగా మొదట చేసిన దాని వలె ఉండవలసియున్నది. మొదటివలె స్వరూప స్వభావము కలిగియుండాలి. తన పోలిక స్వరూపములో యేసుక్రీస్తులో మరలా తన పూర్వపు సృష్టిని పునరుద్ధరించబడుట జరిగినది.

అవును దేవుడు పాప శరీరాకారపు రూపు దాల్చెను. ఒక బలి అర్పణగా అర్పించ బడుటకును శిలువలో తన శరీరమందు పాపశిక్షను భరించెను. అందువలన తన కుమారులు కుమార్తెలు మరలా తన యొద్దకు అనగా తాను ఎవరినైతే ముందుగా ఎరిగియుండి ఎవరిని ఎన్నిక చేసుకునే తిరిగి వచ్చునట్లు మార్గము ఏర్పరచెను.

ఇప్పుడు దేవుడి సృష్టిని దాని స్థితిని పడద్రోయుటకై సాతాను హవ్వలో మోసపూరితమైన పద్ధతిలో తన బీజమును నాటుట ద్వారా మోసము అనే తన మాస్టర్ పీస్‌ను ఉత్పత్తి చేసింది. ఈ కారణం చేత హవ్వ రెండు విధాలుగా జారత్వం జరిగించెను. అది ఆత్మీయమైనదియు శరీర సంబంధముగాను యుండెను. అప్పటి నుండి సమస్త మానవ జాతి అనగా జన్మించుచున్నారు.

అవును తన మోసకరమైన బీజము ద్వారా సాతకాను తన దుష్టత్వమును పాపపు (గురుతను) గుణాలను మానవులలో ప్రవేశ పెట్టి భేదమైన బీజమున కలుగజేసినది. దీని వలన దేవుని యెడల మానవులలో దుర్నీతి సంబంధమైన మనస్సు కలిగెను. అప్పటి వరకు తమకు దేవునితో వున్న స్థితిని పోగొట్టుకొని దిగజారుట జరిగినది. కనుకనే అందరు పాపం చేసి దేవుడిచ్చు మహిమను కోల్పోయిరి. (ఆది 3:23) అని చెప్పబడినది.

## రెండు ప్రవృత్తుల మధ్య పోరాటం

అపోస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక 7వ అధ్యాయంలో మానవునిలో గల రెండు ప్రవృత్తుల మధ్య పోరాటమును గురించి వ్రాసిన దానిని చూడగలము. దీనిని బట్టి

చెడుతనమునకు కేవలం విరుద్ధముగా మంచి తనము ఎలా ఎదురు నిలువగలదు, నిలువలేదు. ఎందుకంటే ఏ ఒక్కరు కూడా ఆత్మీయంగా జన్మించలేదు. కనుక ప్రతివారు 90% చెరుపబడిన మనస్సుతోను 10% శరీర కలయిక వలన కలుగుచున్నారు. కాబట్టి ఈలాంటి మనస్సు మనస్సాక్షి కలిగిన మనము ఇది మంచిది ఇది చెడు దీనిని ఎదిరించాలని మనకు తెలుపుచున్నారు. మనం జరిపించలేము దీనికి గల కారణము మన ప్రాణము ఆత్మీయంగా చనిపోయింది. కనుకనే మనము చీకటిని వెలుగుకంటే ఎక్కువగా ప్రేమించుచున్నాము. మనమిప్పుడు చీకటిని ప్రేమించు ప్రాణాత్మ ద్వారా బ్రతుకుచున్నాము.

మానవుడు చెడు స్వభావమును జన్మతా కలిగియున్నాడు. మానవునిలో గల ఆ స్వభావము మనిషిని వెలుగునకు దూరంగా నడిపిస్తుంది. ఎందుకంటే వెలుగు తన దుష్టత్వాన్ని బహిరంగ పరచునని తెలిసి లోక సంబంధమైన వాటి వైపు మన మనస్సును నడిపిస్తూ వెలుగునకు దూరంగా మనిషిని నడిపిస్తుంది. ఆవిధంగా వెలుతురు ప్రకాశించుచున్న ప్రతిసారి దానిని మనం తిరస్కరిస్తాము. ఈ విధముగా మానవుడు సత్యము వైపు నిత్యజీవము వైపు వెళ్ళకుండా చీకటి చేస్తుంది. (యోహాను 3:19-20)

దేవుడు తన కుమారుని పాప శరీరాకారంలో తన పోలికలో పంపి పాపమునకు పరిహారం చేసెను. తన శరీరమందు పాపమునకు శిక్షవిధించెను. ఎందుకనగా ఎవరైతే తన పాప సంబంధమైన స్వభావమును అనుసరించక ఆత్మ సంబంధమైన స్వభావముతో జీవించుటకు ఇష్టపడి నీతిమంతులుగా తీర్చబడుటకు ఆసక్తి గలిగి ఉంటారో వారికోసం ధర్మశాస్త్ర సంబంధమైన లోటును సరిచేయుటకు ఇలా చేసెను. అందుకే శరీర సంబంధమైన మనస్సు మరణమునకు ఆత్మ సంబంధమైన మనస్సు జీవమును, సమాధానమును కలిగిస్తాయి. (రోమా 8:6) ఎందరు తన ఆత్మద్వారా నడిపించబడుదురో వారందరు దేవుని కుమారులనబడుదురు.

## రూపాతంరము

"కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతను బట్టి మిమ్మును బతిమాలు కుంటున్నాను. ఇట్టి సేవ మీకు అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి."

"మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రతికించెను. అయినను దేవుడు కరుణా సంపన్నుడైయుండి మనము మన అపరాధముల చేత చచ్చిన వారమైయుండినపుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను. కృప చేత మీరు రక్షింపబడియున్నారు. క్రీస్తు యేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యమును రాబోవు యుగములలో తన నిమిత్తము క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడా లేపి పరలోకమందు ఆయనలో కూడా కూర్చుండ బెట్టెను. (ఎఫెస్సీ 2:1,4-6)

పౌలుగారు తన పత్రికలలో వ్రాసిన దానిని పరిశీలించినపుడు అనేక మంది అంత్యకాల వర్తమాన బోధకులు ప్రాణమును గురించి విశ్వాసులకు బోధించుచున్న విషయం నిరాధారములని గ్రహిస్తాము. మనిషి ఎప్పుడైతే మారుమనస్సు పొందుతాడో అప్పుడు అతని ప్రాణము క్రీస్తు సంబంధమైనదిగా మారుతుందని, కొందరు నిత్యజీవమునకు నిర్ణయించబడిన దేవుని బిడ్డలు

రెండు రకాల ప్రాణములను కలిగియుంటారని మారుమనస్సు పొందినపుడు లోకసంబంధమైన ప్రాణము దేవుని ఆత్మ సంబంధమైన ప్రాణముచే బయటకు నెట్టివేయబడుతుందని మరికొందరు నమ్ముచున్నారు.

ఈలాటి బోధలు దేవుని వాక్యాను సారమైనవి కావు వీటివలన దేవుని వాక్యము మరియు ప్రవక్త వర్తమానము కూడా నిస్తేజపరచబడుచున్నది. ఈలాటి వారిలో కొందరు తాము ప్రవక్త వర్తమానమును పరిశోధించామని ప్రవక్త చెప్పిన దానినే మేము బోధించుచున్నామని చెప్పుకుంటున్నారు.

ఎలాంటి బోధకాని ప్రత్యక్షతకానీ వాక్యము చేత బలపరచనట్లయితై (లేక) వాక్యముతో కనుక సరిపోకపోతే అది సత్యముకాదు. సంఘుశాఖల బోధల అబేధ్యమైన జల్లెడ వంటి సంకర బోద అని గ్రహించాలి. బ్రదర్ బ్రాన్హాం గారు దైవ వాక్యమును ఆత్మ ప్రతక్షతతో బోధించగా దానిని అర్థం చేసుకోలేని వారు ఆయన ప్రసంగాలలోని కొన్ని వచనాలు తమ సొంత భావాలు జతపరచి వర్తమానముగా బోధించుచున్నారు.

పౌలుగారు వ్రాసిన పదాలను గమనిస్తే ఈ కొద్ది మాటల అర్థం గమనిస్తే అది మనము కలిగియున్న ప్రాణమును గురించేనని అర్థమవుతుంది. మార్పు చెందిన మారుతున్న అని రెండు ప్రాణములు అని బోధించే వాటిలో నిజం లేదని గ్రహించాలి.

## తిరిగి జన్మించుట

“ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని దేవుని రాజ్యమును గురించిన గ్రహింపు మరియు దేవుని రాజ్య ప్రవేశము సాధ్యము కాదని ప్రభువైన యేసు చెప్పెను (యోహాను 3:3-8) జన్మించిన అనుభవము దేవుని యొక్క ఆత్మ వలన కలిగెడు పరలోకపు జన్మగావుంటుంది. సాధారణ జననము జరుగుటలో ఎలాగు మూడు విషయాలు ఉంటాయో అలాగే ఆత్మీయ జననములో కూడా మూడు విషయాలుంటాయి.

సాధారణ జననములో నీరు మరియు రక్తము మొదట వస్తాయి. అటు తరువాత జీవము ఉంటాయి. దీనికి సమాంతరముగా ఆత్మీయ జననంలో నీరు అనేది వాక్యము. యేసు క్రీస్తు వారి రక్తము పరిశుద్ధాత్మ యొక్క జీవము ఉంటాయి.(1యోహాను 5:6-9, ఎఫెసీ 5:26, 3:5, యాకోబు 1:18) చదవండి. జ్ఞాపకం చేసుకొనండి మనకు ఈ ఆత్మీయ జీవము వధువైన దేవుని కుమారులకు కల్వరిలో ప్రాప్తించింది. ఆయన ప్రక్కభాగమునుండి రక్తము మరియు నీరు వచ్చెను. (యోహాను19:34)

ఒక విత్తనము కనుక జీవమును కలిగి ఉనికిలోనికి వచ్చునపుడు మొదటే జీవమురాదు అలాగే స్త్రీ కూడా. ఆమెలోనికి పురుష బీజము ప్రవేశించి ఫలించకుండా ఏ స్త్రీ కూడా బిడ్డలను కనలేదు. (కొందరు శాస్త్రవేత్తలు దీనికి విరుద్దముగా ప్రయత్నంచుచున్నారు.) పురుషుడే కనుక వ్యంధ్యుడైతే అతని నుండి సంతానము కలుగదు.

ఇదేవిధముగా ఒక మనుష్యుడు ఆత్మవలన జన్మించుటకు ముందుగా అతను దేవుని యొక్క బీజము (సంతానముగా) ఉండాలి. అయితే ఎవరు దేవుని యొక్క సంతానము ఎవరు కాదు అనే విషయము దేవుడు తాను ముందుగానే ఎన్నిక చేసిన వారి విషయమైన ఒక మర్మముగా ఉన్నది.

మనిషి ఒక నిమిత్త మాత్రునిగా ఉన్నాడు. దేవుని యొక్క దయాగుణము ఎంత గొప్పదంటే

పాపము చేసి పడిపోయిన మానవులను, పతనపు స్థితి వలన కలిగే మరణము నుండి తప్పించి నిత్యజీవము పొందునట్లు ఒక మార్గమును ఏర్పాటు చేసియుండెను. దీనికి మానవుడు తన ముందున్న మార్గములలో సరియైన దానిని ఎన్నుకోవలసియుండెను. సర్వంతర్యామి, సర్వశక్తి సంపన్నుడైన దేవుడు ఆదినుండి చివరి వరకు మరియు అంతమునుండి ఆదివరకు ఎరిగియుండును కనుక మనము జన్మించకమునుపే మన గురించి సమస్తము ఎరిగియున్నాడు.

ఈ విషయము గురించే అపోస్తలుడైన పౌలుగారు ఎఫెస్సీనందుగల క్రైస్తవులకు ఇలా వ్రాసినారు. ...తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగాను దేవుడు తన చిత్త ప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా ప్రారంభ దినాలనుండి కూడా అనేకులు ముందుగానే ఎన్నుకొనుట అను దానిని అంగీకరించుట లేదు. సర్వశక్తి గలవాడు సర్వస్వము ఎరిగినవాడైన దేవుడు (అనగా ఒకేసారి అంతటా దర్శనమిచ్చువాడు) లేక కనిపించకుండా ఉండగలవాడు అయిన దేవునికి తన జ్ఞానము చొప్పున ఎన్నుకొనగల అధికారం ఆయనకు ఉంటుంది. పరిశుద్ధులు పొందిన వారై విధేయులగుట యేసుక్రీస్తు రక్తము వలన ప్రోక్షించబడుటకును ఏర్పరచబడిన వారికి (1పేతురు 1:2) మరియు (రోమా 8:29) చదవండి.

మానవులు పాపము చేయుటకు దారి తీసిన పరిస్థితులు దేవుడు ముందుగానే ఎరిగియుండియు దానిని అనుమతించుటకు గల కారణం ఏమిటంటే మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమ దాని ఎదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నదగినవి కావని ఎంచుచున్నారు. (రోమా 8:18-23 వచనాలు చదవండి) అనగా మునుపటి కంటే మరింత ఎక్కువ ఫలం పొందుతాము అని గ్రహించాలి. చెప్పాలంటే జన్మించుచున్న ప్రతి మానవులు ప్రకృతి రీతిగా నడుచునట్టి (లేక) వాటి వలన ప్రభావితం అగునట్టి ఆత్మ వలన కలుగుచున్నాము. ఈలాటి జననము మరణమునకు దారితీయును. అనగా దేవుని నుండి వేరగుట జరుగును. కనుకనే ఏ భేధము లేదు అందరు పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23) అందువలన మానవుడు దేవుని ఉగ్రత నుండి తప్పించుకొనుటకు గాను తనకు తానే దేవుని కృపాసనమును సమీపించవలసియున్నది.

దేవుడు సర్వాంతర్యామి కనుక భూమికి పునాదులు వేయక మునుపే తన చిత్తమును జరిగించు వారెవరో ఎరిగియుండెను. మరియు అలాంటి వారినే తన సంతానముగా ఏర్పరచుకొనెను. ఈ విధముగా దేవుడు తనయందు (మనస్సులో) ముందుగా ఏర్పరచుకొన్నాడు. మనుష్యుడు జననమునుబట్టి లోక సంబంధిగా ఉన్నప్పటికీ ఎప్పుడైతే పరిశుద్ధాత్మ యొక్క జీవముతో నడుచుట ప్రారంభమైనపుడు ఇక పాపము వలన కలిగే మరణము నుండి విడిపించబతాడు. ఇది ఒక విత్తనము మొలకెత్తుటవలె ఉంటుంది. నీరనే దేవుని పరిశుద్ధాత్మ వాక్యము ఒక మనుష్యుని ప్రాణముపైన కుమ్మరింప బడినపుడు మరియు యేసుక్రీస్తువారి రక్తము శుద్ధిచేస్తుంది. ఆ మనుష్యుడు బ్రతికింపబడి క్రీస్తునందున్న పరలోకంలోని పరిశుద్ధులతో కూడా కూర్చుండచేయును. (ఎఫెసీయులకు 2:1-10)

ఈ రీతిగా ఏ మనుష్యుని ప్రాణము కుమారత్వమునకై ఎన్నికాబడెనో వారియందు ఈ మార్పు జరుగును.

ప్రాణమునునది నిర్ణయించబడిన స్థలమునకు చేరవలసియున్న విత్తనమును పోలి దేవుని మనస్సున (సంకల్పమున) భూమికి పునాదులు వేయకమునుపే ఒకటిగా వుండెను. అయితే

మనుష్యులందరి వలెనే బీజముగా కలిసి ఫలించవలసి యున్నది. (1పేతురు 1:3) దీనిని బట్టి దేవునికి స్తుతి చెల్లించుదాం. (కాని దేవుని యొక్క వధువు బీజమైన వారు మనుష్యుడు ఏర్పరచిన ఆచారాలు, సంఘ సిద్ధాంతాలలో కలిసి (వ్యభిచరించి) మేమే అసలైన క్రీస్తు సంఘములమని చెప్పుకొనుట ఎంతో విచారకరం.

అయితే నీరనే దేవుని వాక్యము, యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధ రక్తం ఎప్పుడు మనపైకి వస్తాయో అప్పుడు మన ప్రాణము ఆత్మ వలన బ్రతికింపబడినదౌతుంది. ఒక సీతాకోక చిలుక తన గూడునుండి ఎగురుటకు వచ్చు మాదిరిగా ఒక మార్పు పొందిన రూపముగా చనిపోయి, క్రొత్త జీవము బయటపడుతుంది. పాత స్వభావము చనిపోయి దేవునియొక్క నూతన స్వభావము పునరుద్ధరింపబడి మనలో జీవించడం ప్రారంభమౌతుంది. మరణం వుండదు. దేవుని యొక్క అక్షయ బీజము మనలో ఉండుటవలన ఇక నిత్య జీవమునే కలిగియుంటాము. (1యోహాను 3:9, పేతురు 1:23)

కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను. (2కొరింథీ 5:1)

## డి-హైబ్రిడైజేషన్

దీనిలో మనిషియందు తనలో దేవుని స్వభావము రూపుదాల్చుట ప్రారంభమౌతుంది. దేవుని ఆత్మ మనిషిలో సర్పస్వభావమును తొలగించి వేయుచూ మరలా మొదటి స్థితికి కృపవలనను యేసుక్రీస్తు వారి జ్ఞానములోను ఎదుగుట ప్రారంభమౌతుంది. (2పేతురు 3:18) బాప్తీస్మమిచ్చు యోహాను యేసుక్రీస్తును గురించి సాక్ష్యమిచ్చెను కదా! ఆయనే వాక్యమైయున్న దేవుడని ఆయన యందు విశ్వాసముంచువారిని పరిశుద్ధాత్మలోను, అగ్నిలోను బాప్తీస్మమిచ్చునని చెప్పెనుకదా పరిశుద్ధాత్మ యొక్క అగ్ని మనలోని పాత స్వభావమును (కల్మషమును) కాల్చివేసి మనలో వాక్యమునకు వ్యతిరేకముగా నిలిచే ప్రతిదానిని తీసివేస్తుంది.

తిరిగి జన్మించినపుడు పరిశుద్ధాత్మ ఒక విశ్వాసి యొక్క ప్రాణమును నూతన స్వభావము గల దానిగా అనగా దేవునిదిగా మార్చును అయితే విశ్వాసి ప్రస్తుతం ప్రకృతి సంబంధముగల ఈ లోకంలోనే వుంటాడు. అయితే శరీరానికి చెందిన పంచేంద్రియాలు తన చుట్టూవున్న పరిసరాల సహవాసం కలిగియుంటాయి. ఇలాంటి స్థితిలో జాగ్రత్త కలిగిలేనట్లయితే అతని ఆత్మ లోకసంబంధ మైన వాటిచేత ప్రభావితం చేయబడి వాటితో కలిసిపోయే లోబడే ప్రమాదం ఉంది.

విశ్వాసి తనలోని పాతపురుషుని తీసివేయుమని చెప్పుటలో ఆశ్చర్యం లేదు ఎందుకంటే పాత స్వభావం శరీరానికి పాపమును మాత్రమే ఇస్తుంది. కనుక దాని బదులు నూతన పురుషుని (స్వభావాన్ని) ధరించుకోమని చెప్పుచున్నాడు. (క్రొత్త జీవమును అనగా ఆత్మచేత నూతన పరచబడినది.) (ఎఫెస్సీ 4:22-24, కొలస్సీ 3:9-10, రోమా 6:6-12) మీరు ఈలోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటవలన రూపాంతరము పొందుడి.

మిగిలిన అపోస్తలులుకూడా తమ పత్రికలలో ఇదే విషయాన్ని అనగా క్రైస్తవులు క్రీస్తు యొక్క వాక్యపు వెలుగులో నడవాలని సూచించెను. దీనినే దావీదు (కీర్తన 119:11) నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము నుంచుమనెను. నిజమైన తిరిగి జన్మించిన అనుభవంగల దేవుని బిడ్డలు దేవుని యొక్క వాక్యపు వెలుగులో సరిచూసుకుంటూ నడుచుట వలన మాత్రమే దేవుని వాక్యపు బీజము పూర్తిగా మనలోని సర్పస్వబావమును పరిశు ద్ధ వాక్యము మునుపటికి మార్చును.

## దేవుని స్వరూపమును దేవుని పోలికలను తిరిగిపొందుట

అపోస్తలుడైన పౌలు కొరింథీలోని విశ్వాసులకు సాదికారత గూర్చి అనగా స్వరూపరమును మహిమను ఘనతను గురించి వివరించెను. (1కొరింథీ 1:1–16) స్వరూపమును బట్టి పురుషుడు స్త్రీకి శిరస్సుగా వున్నాడు. అలాగే పురుషునికి శిరస్సుగా క్రీస్తున్నాడు. మరియు క్రీస్తునకు తలగా దేవుడున్నాడు. కావున స్త్రీ పురుషుని గౌరవించవలెను. తమకు శిరస్సుగా ఉన్నవారికి పురుషుడు క్రీస్తును ఘనపరచాలి క్రీస్తు దేవుని ఘనపరచెను. ఆ విధముగా వారు తమపై వారికి మహిమగా ఉన్నారు.

పౌలుగారు మాట్లాడుతూ మానవులు దేవుని స్వరూపము మరియు మహిమయునై యున్నారని, (1కొరింథీ 11:7) దేవుడు నరుని తన స్వరూపంలో చేయడమేకాక దేవుని యొక్క వారసత్వం (లేక) అంశగా వున్నాడని కనుక దేవుని మహిమను ప్రతిబింబించాల్సివున్నదని తెలిపెను. మానవునిలో దేవుని యొక్క మహిమ ఏమైయున్నదనగా పరిపూర్ణమైన వ్యక్తిత్వము మానవుడు (ఆదాము) దైవీక స్వభావమును పరిపూర్ణ దైవ వ్యక్తిత్వాన్ని తన తండ్రినుండి పొందెను.

అనుకోని రీతిగా ఏదేనులో ఆదాము తీసుకొనిన నిర్ణయం వలన ఉపద్రవం సంభవించెను. దీని ఫలితం ఒక్క ఆదామునకే పరిమితము కాలేదు. సమస్త మానవ జాతికి సంప్రాప్తమయినది. ఒక్క మానవుని వలన పాపము త్రిత్వముగా కలిసియున్న (ఆత్మ, ప్రాణం, శరీరం) మానవునిలో ప్రవేశించి మానవుని వ్యక్తిత్వమును మార్పునకు గురిచేసినది. ఆదిపాపము వలన మానవునిలోని దేవుని యొక్క స్వరూపము. పోలికలు చెరుపబడెను. దీనివలన మానవులంతా దేవుని మహిమను కోల్పోయిరి.

అయితే పాపము దేవుని యొక్క నిత్య జీవపు సంకల్పాన్ని చెడగొట్ట లేక పోయెను. దేవుడు సర్వాధికారి, సర్వశక్తి సంపన్నుడు కనుక ఆది నుండి అంతము వరకు తెలిసియున్నవాడు, ఆయన తనకు తానే విమోచకుడైన బంధువునిగా నిర్ణయించుకొనెను. (రోమా 8:20) కాలము సంపూర్తి అయినపుడు దేవుడు తన అద్వితీయ కుమారుని పంపెను. ఆయన అదృశ్య దేవుని యొక్క స్వరూపమైయుండెను. (కొలస్సీ 1:15, హెబ్రీ 1:13) గ్రీకు ఎక్జాక్ట్ కాపీ అన్నట్లుగా ముందుగా నిర్ణయించబడిన దేవుని సంతానమును, విమోచించుటకు మరల పూర్వపు పోలికలోనికి మనలను మార్చుటకు వచ్చెను. ఆయన దేవుని మూలపు సృష్టిగా (సృష్టిమూలముగా) దేవునికి అర్పణగాను ఉండెను. ఆయన విరువబడెను, పునరుత్థానం చెందెను. ఎందుకనగా చెరుపబడిన ప్రథమ సృష్టి (మాస్టర్ పీస్) తనతో కూడా పునరుత్థానం చెందాలని నిర్ణయించెను.

చెరుపబడిన స్థితిలో గల ప్రధాన సృష్టిని మరలా పూర్వపు రూపురేఖలను పూర్వపు సహజ మహిమను క్రీస్తు యొక్క స్వరూపమును పొందుకొని పాత పూర్వపు స్థితిని పొందుకుంటారు. (కొలస్సీ 3:9–10) ఇంకా చెప్పాలంటే ప్రతివారు కూడా తమ పాత మనస్సును దాని దుష్టత్వమును విడచి మన మొదటి స్థితిని (మొదట మనమేలా చేయబడితిమో ఆలాగున) పొందుకుంటాము.

## దేవుని యొక్క మహిమ

“మనమందరము ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపచేయుచు మహిమ నుండి అధిక మహిమను పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆపోలికగానే మార్చబడుచున్నాము. అంధకారములోనుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడుం తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తు నందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. (2 కొరింథీ 3:18, 4:6)

పాపము మానవునియందలి దైవ స్వభావమును క్షయపరచుట వలన తనలోని దేవుని, దేవుని మహిమను క్రమంగా కోల్పోయెను. పాపఫలితంగా మానవులందరు దేవుని మహినుండి తొలగిపోయిరి. అందుకే యేసుక్రీస్తు మరల మన పూర్వపుస్థితి మనకు కలుగచేయుటకే వచ్చెను.

ఇప్పుడు మనము దేవుని బిడ్డలముగా ముసుకులేని ముఖముగల వారముగావుండి దేవుని వాక్యమనే అద్దములో దేవుని మహిమను ప్రతిబింబించు వారముగా ఉండాలి. మనము స్థిరముగా ఉండి ఆయన యొక్క తనదైన రూపములోనికి మార్పు చెందినవారమై ఆభరణ భూషణంగా ఉండి మహిమనుండి మహిమకు దిన దినము ఎదుగుదుము. ఇదంతా ఏ దేవుడైతే వెలుగు కలుగును గక అని పలుకగా చీకటిపోయి వెలుగు కలిగెనో ఆ దేవుని వలననే ఆ ఆత్మవలననే జరుగును. ఆయన నేడు మన హృదయాలలో ప్రకాశించుచున్నాడు. అనగా ఆయన సార్వభౌమత్వము మహిమను యేసుక్రీస్తు నందు పొందుపరచెను. ఇప్పుడు మన మందరము దేనినైతే దేవుడు సృష్టిప్రారంభమునకు ముందుగానే తన సంకల్పమునందు ఆలోచించి అభిషేకించెనో ఆ అసలైన సృష్టిగా మనము మార్పు చెందబోవుచున్నాము.

ఆదాము హవ్వలే కనుక వాక్యము పాటించినట్లయితే ఇదంతా (విమోచన) అనవసరమైన విషయంగా వుంటుంది. అంతేకాక వారి సంతానమందరు కూడా దేవుని స్వరూపంలోను, దేవుని పోలికలోను ఉండెడివారు. ఇదే దేవుని అసలు సంకల్పము.

పరిపూర్ణతగల జంతువు దాని సంతానము సక్రమముగా వున్నట్లయితే వాటి తరువాత తరములు కూడా ఆలాగున ఒక క్రమములో నడచినట్లయితే అవి తమ స్వరూపాలను పోలికలను ఖచ్చితముగా కలిగి మొదటి వాటివలె పరిపూర్ణత కలిగియుంటాయి. ఆ విధంగా ఒక దేవుని కుమారుడు ఎప్పటికినీ దేవుని కుమారులనే కలుగ జేయును. దేవుని స్వరూపమును, దేవుని పోలికలను, దేవుని మహిమను ప్రతిబింబించు వారిగానే ఉంటాడు.

## ఆత్మ వలన జీవము

నూతన నిబంధనలో రోమా పత్రిక బహుగొప్పది. 8వ అధ్యాయంలో ఒక క్రైస్తవుని యొక్క ఆత్మీయ జీవితము ఆత్మ వలన నడిపించబడుట అను విషయాలను పౌలు చక్కగా వివరించెను. క్రింది వచనాలను వాటి సత్యమును గ్రహించండి. రోమా 8:1,5,14 కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు.. శరీరాను సారులు శరీర విషయముల మీద మనస్సు నుంతురు.. దేవుని ఆత్మ చేత ఎందరు నడిపించబడుదురో వారందరు కుమారులై యుందురు. చూడగా ఆత్మ ద్వారా నడుచుట ఎంతో ప్రాముఖ్యమని గ్రహించుదుము. దేవుని ఆత్మ విశ్వాసిని నడిపినపుడు మార్పుకలుగును. మహిమనుండి మహిమకు దేవుని కుమారుని స్వరూపములోనికిని అనగా కనబడని ఏ స్వరూపమందు దేవుడుండెనో మరియు ఏ మహిమలతో ఉండెనో ఆలాగున మనలను మార్చును. (2కొరింథీ 3:18, రోమా 8:29, కొలస్సీ 1:15, 1కొరింథీ 4:6, హెబ్రీ 1:3 చదవండి.)

## ఆయన పునరుత్థానపు పోలికలోనికి

దేవుడు తన విమోచన ప్రణాళికలో ఆత్మను, ప్రాణమును మాత్రమే కాక శరీరమును కూడా విమోచించ సంకల్పించెను ఎందుకంటే మానవులు శరీరధారులుగా భూమిపైన నివసించాలని సృష్టింపబడెను.

అయితే పాపము వలన ప్రాణమునకు మరణం సంభవించుటే కాక, శరీరమునకు కూడా మరణాన్ని తెచ్చింది. అయితే మరణము మొదట ప్రాణమును లోపరచుకొనుట జరిగిన తరువాతనో కాని శరీరాన్ని తాకలేదు. మరణం మొదట అవ్వ మనస్సునందు ప్రవేశించి తద్వారా ప్రాణమునకు చేరినది.

హవ్వలోని దేవుని స్వాస్థ్యము మోసము అనెడి పదార్థముతో విషపూరితం చేయబడినది. అయితే ఆదాము తనలోని స్వాస్థ్యమును విషపూరితం చేసుకోలేదు. కాని అవ్వకు శిరస్సుగా వున్న కారణంగా ఆమె నిమిత్తం సమస్తము భరింప సిద్ధపడెను. ఆదాము కనుక ఆమె పాపముతో పాలిభాగస్తునిగా గుర్తింపబడకపోతే కనుక అవ్వ యొక్క పాత్ర అక్కడితో ముగిసేది.

సర్వశక్తిగల దేవుడు తెలిపినట్లు పాపము చేసిన వారే మరణమునొందెదరు అను మాట ప్రకారముగా పాపము విషము వలె ప్రవేశించుట వలన ప్రాణము మలినము కాబడి జీవజలపు ఊటయైన దేవుని నుండి తనకు తానే వేరుపడినది. తరువాత వెంటనే మరణము అధికారం పొందుట శరీరం క్షీణించుట (శరీరం కణములు చనిపోవుట) అపవిత్రత ప్రారంభములు దేవుని స్వాస్థ్యమునకు మరణం నిశ్చయమైనది. యేసుక్రీస్తు వారు మార్కు 7:20లో చెప్పినట్లుగా మనుష్యుని లోపలినుండి బయలువెళ్ళునది మనుష్యుని అపవిత్ర పరచును. పుల్లని రుచిగల ఒకఫలమును దానిని వాసన చూచి ఇది పులుపైన ఫలమని గుర్తించినప్పటికీ దానిని కొరికి రుచిచూచుట వలన మాత్రమే దాని పుల్లని లక్షణము నిర్ధారించగలము. అదేవిధముగా మానవునిలో గల అపవిత్రుడైన అంతర పురుషుడు కంటికి కనబడడు కాని శరీర క్రియల ద్వారా గుర్తించబడతాడు.

అందువలన యేసుక్రీస్తు వారు మనలను రక్షించి పూర్తి మానవుని తిరిగి తనకు స్వాస్థ్యముగా కొనుటకు వచ్చెను. మొదట ఆత్మను ప్రాణమును అటు తరువాత శరీరమును విడిపించాడు క్రీస్తునందు నిద్రించిన వారును, సజీవులుగా వున్న వారును తమ శరీరముల విమోచన కొరకు ఎదురు చూస్తున్నారు. ఇదంతా కూడా యేసుక్రీస్తు మరియు నిజమైన వధువు సంఘపు పరిశుద్ధులయందు మహిమపరచబడును. (2థెస్స 1:9,10)

ఇదంతా నిజమేనా? దీనికి ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని చూడగా "మృతులేలాగు లేతురు? వారెట్టి శరీరముతో వత్తురని యొకడు అడుగును." (1కొరింథీ 15:35) దీనికి బైబిలులోని సమాధానములు ఇవి.

ఓ అవివేకి నీవు విత్తునది చచ్చితేనే గాని బ్రతికింపబడదు కదా! నీ విత్తుదానిని చూడగా అది గోదుమ గింజయైనను సరే, మరియే గింజయైనను సరే, వట్టి గింజనే విత్తుచున్నావు గాని పుట్టబోవు శరీరమును విత్తుటలేదు. (1కొరింథీ 15:36-37)

"మృతుల పునరుత్థానమును అలాగే శరీరము క్షయమనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును ఘనహీనమైనదిగా విత్తబడి, మహిమగలదిగా లేపబడును. బలహీనమైనదిగా విత్తబడి, బలమైనదిగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధమైన శరీరముగా కూడా ఉన్నది. ఇందు విషయమై ఆదామును మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాముజీవింపచేయు ఆత్మ ఆయెను." సమస్తమును తనకు లోపరచుకొన జాలిన శక్తిని బట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమ గల శరీరమునకు సమరూపము గల దానిగా మార్చును. (ఫిలిప్పీ 3:21)

“క్షయమైన శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది. మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది.” (1కొరింథీ 15:53)

పరిశుద్ధాత్మతో పౌలుగారు వ్రాసిన మాటలను బట్టి దేవుడు తన కుమారుని పాప శరీరాకారములో పంపిన విధానం ఆ పాపములకు తన శరీరమందు శిక్షవిధించిన విషయం (రోమా 8:3) లేఖనాలలో చూస్తాము.

“...మనము బాప్తీస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గల వారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గలవారమైయుందుము. (రోమా 6:4,5)

అవును దేవుని కుమారుడు శరీరధారిగా వచ్చి పాపపరిహారం చేసి శరీరములోని పాప స్వభావాన్ని పారద్రోలుటకువచ్చెను కనుక ఇలాగ మన ప్రాచీన పురుషుడు ఆయనతో పాటుగా సిలువ వేయబడెను. (అనగా నాశనము చేయబడుచున్నది.) (నశించుచున్నది.) ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థక మగునట్లు మనప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని ఎరుగుదుము. చనిపోయినవాడు పాప విముక్తుడని తీర్పుపొందియున్నాడు. (రోమా 6:6,7) ఆమెన్, కనుక బాప్తీస్మమునందు మనము ఆయనతో కూడా మరణము నందు పాలి వారమైయున్నాము. కనుక ఇప్పుడు మనం స్వతంత్రులము.

మన పాపశరీరము మృతిచెందవలసియున్నది. ఎప్పుడైతే మన పాపశరీరము మరణమగునో దేవుని యొక్క నీతి పూర్వకమైన స్వభావం ప్రత్యక్షపరచుట జరుగును. ఎప్పుడైతే మన ప్రాణము మార్పునొంది పాపమునుండి విముక్తి పొందెనో, అంతరంగ పురుషుడు రూపుదాల్చి లోకమునకు కనబరచుకొనును అదే నిత్యజీవము. శరీరములు పునరుత్థానం చెందిన రోజున ఈ విషయం లోకమునకు తెలుస్తుంది. క్రీస్తు ఎలాగ మృతి నుండి లేచెనో అలా మనము కూడా పునరుత్థానం చెందుతాము. మృతులలో నుండి యేసును లేపిన వాని ఆత్మమీలో నివసించిన యెడల మృతులలో నుండి క్రీసుత యేసును లేపిన వాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపచేయును. (రోమా 8:11)

ఆయన మరణమునందు ఐక్యతను కలవారమైన యెడల ఆయనతో పునరుత్థాన మందును ఐక్యతను కలిగియుందుము. క్రీస్తు పోలికలోనికి మార్పుచెందిన మనము అదేరీతిగా ఆయన మహిమ శరీరము మాదిరిగా నూతన జీవనమును, నూతన శరీరమును, పొందుము. ఆహా! దేవుని పరిశుద్ధ నామం ఎంత దీవెన కరం.

## దేవుని కుమారుల ప్రత్యక్షత

మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ ఎదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాము అని పౌలుగారి కంటే మనం ఎక్కువగా చెప్పలేము. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగలు ఆశతో కనిపెట్టుచున్నది. సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచూ ప్రసవవేదన పడుచున్నదని యెరుగుదుము. అంతేకాదు ఆత్మ యొక్క ప్రథమ ఫలము నొందిన మనము కూడా దత్త పుత్రత్వము కొరకు అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచూ మనలో మనము మూలుగుచున్నాము. (రోమా 8:18,19,22,23)

ఎన్నడు తప్పని దేవుని వాక్యప్రకారం మన మందరం ఆయన కుమారులుగా వెయ్యేండ్లు పాలనలో తిరిగి జీవించుతాము (మత్త 19:28) వధువుగానున్న పరిశుద్ధులముగా కనబరచ బడుతాము ఆయన దత్తపుత్రులముగా తండ్రియొక్క మహిమగా ఉంటాము. విరిగిన మూలపు సృష్టి పునరుజ్జీవింపబడును. క్రీస్తులో ఆయన సింహాసము పైన కూర్చుండుట జరుగును. ఆమేన్.

కనుక దేవుని నోటినుండి వచ్చిన విలువైన వాక్యము యొక్క వెలుగులో మనం నడుద్దాం. దేవుని నోటినుండి వచ్చిన ప్రతిమాట వలన దేవుని బిడ్డలు జీవించెదరు. (మత్తయి 4:4, ద్వితీ 8:3)

ప్రతి ఒక్క దేవుని వాక్యము కూడా మన తలపైని వెంట్రుకల వలెనే లెక్కించబడియున్నది. (మత్తయి 10:30) ప్రతి వచనము కూడా పెరుగుటకు అనుమతించబడిన స్త్రీ తలపైన ఉండు వెంట్రుక వంటిదిగావుంది. ఇది క్రీస్తునకు మహిమగా వధువుగా ఉంటుండగా దేవునికి మహిమగా వుంటారు. దేవుని యొక్క ప్రతి వాక్యము వలన జీవించుచున్నాము. ఆలాగున కొనసాగుదాం. ఎవరైతే దేవుని వాక్యమును ముక్కలుగా చేయుచున్నారో వారు దేవుని మహిమను కూడా తగ్గించు వారైయున్నారు. వీరు వధువు కలిగియున్న మహిమ యొక్క స్థితిని కలిగియుండరు.

కనుక ఇక్కడ ఉన్న వాక్య ప్రకారముగా జీవించుదాం! ప్రభువైన యేసూ రమ్ము!





## ప్రార్థనా సహాయము కొరకు

1. పేరు ____________________

2. తండ్రి పేరు ____________________

3. వయస్సు ____________________

4. అడ్రసు ____________________

____________________

____________________

5. సెల్ నెం. ____________________

6. ఇమెయిల్ అడ్రస్ ____________________

ప్రార్థనా అవసరత ఈ క్రింది గీతల మీద వ్రాయండి.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## మా ప్రచురణలు (తెలుగులో)

- ఇరువురు ఏక శరీరమై యుందురు
- ఆది పాపము
- దేవుని పోలిక - స్వరూపము
- ఈ ఘడియ యొక్క వర్తమానము ఏమైయున్నది?
- రెలిగో

## రానైయున్న ప్రచురణలు

- ఆదాము పాపము
- వాక్యము (లోగోస్)







**To order, Please write to:**

*The Eagle screams…*



*…the Dove leads.*


**PROPHETIC*REVELATION**

**Ghim Moh Estate Post Office Box 333**
**Republic of Singapore 912742**